# విద్యతోనే మనకు అస్తిత్వం సాధ్యం



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



- ప్రతిరోజు విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలి
- టీచర్లు, తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గౌరవించాలి
- జవహర్ నవోదయ విద్యాలయం వార్షిక దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

7లో

సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం 29, మార్చి 2025 8 పేజీలు



# మతసామరస్యాన్ని చాటుతూ లౌకిక విలువలను కాపాడుకుందాం

- ప్రజల మధ్య ఐక్యత భావం పెంచుతున్న 'ఇఫ్తార్'
- సమాజంలో శాంతిని నెలకొల్పుతున్న పవిత్ర రంజాన్ మాసం
- రంజాన్ మాస స్ఫూర్తితో రాగద్వేషాలు దూరం చేసుకోవాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- కొత్తగూడెం క్లబ్బులో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత
- ఉల్లాసంగా ఇఫ్తార్ విందు..పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్





భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో , సూర్య (మేజర్ న్యూస్)- మతసామరస్యాన్ని చాటుతూ లౌకిక విలువలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని, అందుకు పండుగలు దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్బులో కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండేలా స్థాయి ఇఫ్తార్ విందు కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక నమాజు అనంతరం ఉపవాస దీక్ష విరమించిన ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ రంజాన్ మాసంలో నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతాభావం పెంచుతున్నాయని అన్నారు. ప్రజల ఆచార వ్యవహారాలను గౌరవిస్తూ ప్రభుత్వం పండుగల సమయాల్లో అధికారిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు.

2లో



# బాధితుల కుటుంబాలకు రూ.1కోటి నష్టపరిహారం చెల్లించాలి

- సిపిఎం, సిపిఐ, బిఆర్ఎస్ పార్టీల డిమాండ్
- భద్రాచలంలో కుప్పకూలిన భవన శిథిలాలు తొలగింపు పూర్తి
- భవనం శిథిలాల కింద మరో మృతదేహం లభ్యం
- 36 గంటలు రిస్క్యూ తర్వాత సుతారి మేస్త్రి పడి శాల ఉపేందర్ మృతదేహం లభ్యం
- పోస్టుమార్టం కోసం మృతదేహం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు..
- పోలీసుల ఎదుట లొంగిపోయిన భవన యజమాని శ్రీపతి శ్రీనివాస్..
- బాధిత కుటుంబాలతో కలిసిఆందోళన కార్యక్రమం నిర్వహించిన సిపిఎం,సిపిఐ,బిఆర్ఎస్, ప్రజా సంఘాలు

భద్రాచలం, సూర్య(మేజర్ న్యూస్) - భద్రాచలం పట్టణంలో కుప్పకూలిన ఆరంతస్తుల భవన శిథిలాల కింద మరొక మృతదేహం లభ్యమైంది. భవన శిథిలాల తొలగింపులో భాగంగా 36 గంటలు శ్రమించి సుతారి మేస్త్రి అయిన పడిశాల ఉపేందర్ మృతదేహాన్ని రిస్క్ టీం సిబ్బంది శుక్రవారం తెల్లవారుజామున బయటకు తీసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు.రెండు మృతదేహాలు దొరకడంతో రిస్క్యూ ఆపరేషన్ నిలిపివేశారు. ఆ రెండు మృతదేహాలు పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన క్రమంలో ఆసుపత్రి మా మార్చురీలో ఉన్న మృతదేహాల వద్ద బాధిత కుటుంబాల తో కలిసి వామపక్ష పార్టీలు బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలనిఆందోళనకు దిగారు. భద్రాచలంలో భవనం కుప్పకూలిన ఘటన పట్టణంలో ప్రజలను భయబ్రాంతులకు గురిచేసింది. పట్టణంలో సూపర్ బజార్ సెంటర్లో నాణ్యతలేని నిర్మాణాలతో చేపట్టిన ఆరంతస్తుల భవనం మూడు రోజుల క్రితం కుప్పకూలి ఇద్దరు కూలీలుమృతి చెందిన సంఘటన తెలిసిందే.



2లో




# రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



7వ పేజీలో...



# రేషన్ దొంగలు పట్టివేత...

- కేసు చేధించిన కల్లూరు పోలీసులు
- అభినందించిన ఏసీపీ...

5లో

సూర్య www.suryaa.com

శనివారం 29, మార్చి 2025

## మతసామరస్యాన్ని చాటుతూ లౌకిక విలువలను కాపాడుకుందాం

మొదటి పేజీ తరువాయి

పవిత్ర రంజాన్ మాసం సమాజంలో శాంతిని నెలకొల్పుతుందని, ప్రజల, కులాలు, మతాల మధ్య గద్వేషాలను దూరం చేస్తుందన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు చేపట్టిన కఠినమైన ఉపవాస దీక్షలు వారి కుటుంబాలతో పాటు సమాజంలో శాంతిని, ప్రేమను నెలకొల్పడానికి, సోదర భావం, దాతృత్వాన్ని పెంచడానికి దోహదపడుతుందని, ప్రజాస్వామ్య దేశంలో కులమతాలకతీతంగా మతసామరస్యాన్ని చాటి చెబుతోందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికోసం, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులకు తాను చేస్తున్న కృషికి ప్రజలు, అధికారులు సహకరించి మరింతగా ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి, ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్, మత గురువులు మహమ్మద్ మునావర్ హుస్సేన్, అబ్దుల్ అజిజ్ మంజార్, మత పెద్దలు జహంగీర్ షరీఫ్, రబ్ సాబ్, అబీద్ హుస్సేన్, జావీద్ సాటే, బాసిత్ భాయ్, ఖాద్రి, యాకుబ్, సిపిఐ నాయకులు దుర్గరాశి వెంకన్న, వాసిరెడ్డి మురళి, తూము చౌదరి, నాగా సీతారాములు, పల్లపోతు సాయి, మాజీ కౌన్సిలర్స్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## బాధితుల కుటుంబాలకు రూ.1కోటీ నష్టపరిహారం చెల్లించాలి

మొదటి పేజీ తరువాయి




సిపిఎం, సిపిఐ, టిఆర్ఎస్ పార్టీలు, ప్రజా సంఘాలు బాధిత కుటుంబాలతో కలసి రూ 1కోటి ఎక్స్ గ్రేషియాతో పాటు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలనిడిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమముతో రోడ్లపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఆందోళన ప్రదేశానికి చేరుకున్న స్థానిక పోలీసులు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలతో చర్చించారు.బయట కుటుంబాలకు వెంటనే న్యాయం జరగాలని వారు డిమాండ్ చేశారు.కుప్పకూలిన భవన ఘటనలో ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ ఎస్పీ సింగరేణి రిస్క్యూ టీం బృందాలను, అగ్నిమాపక శాఖతో పాటు స్పెషల్ పార్టీ బలగాలను తెప్పించి శిధిలాల కింద ఉన్న మృతులను గుర్తించే సహాయక చర్యలు చేపట్టారు. శిధిలాల కింద నుంచి బుధవారం అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో చల్ల కామేశ్వరరావు 40 సంవత్సరాలు కొనఊపిరితో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు బయటకు తీసుకురావడం జరిగింది.అప్పటికే కొన ఊపిరితో ఉన్న కామేశ్వరరావును హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగానే అతడు మృతి చెందాడు అని వైద్యులు ప్రకటించారు. ఆ మృతదేహాన్న పోస్టుమార్టం కోసం మార్చురీలో భద్రపరిచారు. ఈ క్రమంలో మరొక సుతారి మేస్త్రి అయిన పడిశాల ఉపేందర్ కూడా శిధిలాల కింద మృతి చెందినట్లు అధికారులు మొదటి రోజే అంచనాకు వచ్చినట్లు తెలిసింది. అధికారులు సహాయక చర్యలు మరింత ముమ్మరం చేశారు. శుక్రవారం రాత్రి రెండవ మృతుడు అయినా ఉపేందర్ మృతదేహం ఆచూకీ కనుగొని రిస్క్యూ టీము బయటకు తీసింది. పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. రెండు మృత దేహాలకు పోస్టుమార్టం నిర్వహించి పంచినామా చేసినట్లు సమాచారం. కుప్పకూలిన భవన యజమాని శ్రీపతి శ్రీనివాసు పై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఉపాధ్యాయులకు సంబంధించిన జిపిఎఫ్, టీఎస్ జి ఎల్ ఐ, ఎస్ ఎల్ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో టేకులపల్లి మండల తాసిల్దార్ నాగ భవానికి శుక్రవారం వినతి పత్రం అందజేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.డి ఎ, పి ఆర్ సి ప్రకటించి, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ అమలు చేయాలని,పొదిలి సత్యనారాయణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పిఆర్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇచ్చిన పిలుపులో భాగంగా తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పిఆర్టియు టిఎస్ టేకులపల్లి మండలశాఖ అధ్యక్షులు జి మోతిలాల్ మాట్లాడుతూ, ఆదాయం పన్ను చెల్లించి ,దాచుకున్న సొమ్మును తిరిగితీసుకొనుటకు, నెలలు, సంవత్సరాలు, పడుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రావాలంటే ,హైకోర్టులకు వెళ్లి మా సొమ్మును మాకు తిరిగి ఇప్పించాలని విజ్ఞప్తి చేయవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు బిఎం విజయనిర్మల, జిల్లా ఉపాధ్యక్షులు టి రవీందర్ , మండల అధ్యక్షులు మోతిలాల్ , ప్రధాన కార్యదర్శి బి. రమేష్ బాబు,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బి.బాలు, పిఆర్టియు నాయకులు బి.హతిరం, మూడ్. రమణ ,బి.శంకర్, సిహెచ్. మురళిధర్ రావు, వెంకటరెడ్డి , రవీందర్ , రిటైర్మెంట్ సిఐ.జరా. బిక్షం,మండలంలోని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలోని నిరుపేదలకు న్యాయం జరిగే వరకూ మా పోరాటం ఆగదు

**బిజెపి బిజెఎంసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు**

**నేడు 3000 మందితో జాతీయ రాష్ట్ర ముఖ్య నేతలు సమావేశం**

**హాజరుకానున్న బిజెపి బిజెఎంసి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్ పవార్**

**స్థానిక సంస్థల ఎన్నికల పై కార్యకర్తలకు దిశా నిర్దేశం**



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** ఏజెన్సీలో ఉన్న నిరుపేదలకు కనీస అవసరాలు తీరేంతవరకు తమ పోరాటం ఆగదని బిజెపి బిజెఎంసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దామరచర్ల గ్రామంలోని ఎస్ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అయినా కూడా గత ప్రభుత్వం ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీలో ఉన్న నిరుపేదలను పట్టించుకోవడం లేదన్నారు. అందులో భాగంగానే నేడు దామరచర్ల గ్రామంలోని ఎస్ఆర్ గార్డెన్ లో ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 39 మండలాల నుంచి మండలానికి 100 మంది చొప్పున 4000 మందితో భారీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి ముందు అయ్యన్నపాలెం సర్కిల్ నుంచి దామరచర్ల లోని ఎస్ఆర్ గార్డెన్ వరకు భారీ ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఏజెన్సీలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయంపై చర్చించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుందన్నారు. దాంతో పాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ అలయన్స్ లో ఉన్న పార్టీలతో కలిసి స్థానిక సంస్థల్లో తమ అభ్యర్థులను నిలబెట్టే యోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా. ఎస్ పవార్ బిజెపి బిజెఎంసి జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు దక్షిణ భారత ఇన్చార్జ్, ధీరజ్ శర్మ జాతీయ అధ్యక్షుడు నేషనలిస్ట్ యూత్ కాంగ్రెస్ (ఎన్ సిపి) యష్ పా జాతీయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి (ఎన్.వై.సి ఎన్.సి.పి) పి.కె. నజేష్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి వర్కింగ్ కమిటీ సభ్యుడు ఎన్.సి.పి సునీల్ జాదవ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఎన్.సి.పి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొణక రామదాసు, రాజులపాటి ఐలయ్య, ముక్తి మల్లేష్, కోడెం సీతాకుమారి, పైధా సోము, కుంజ నాగేంద్రబాబు, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులపై దాడులు అరికట్టాలి

**పాస్టర్ ప్రవీణ్ మృతి పై విచారణ సమగ్రంగా నిర్వహించాలి**

**బూర్గంపాడులో నిరసన ప్రదర్శన.. శాంతి ర్యాలీ**



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)–** క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టా లని, పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యకు కార కులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆల్ పాస్టర్స్ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రమైన బూర్గంపాడులోని అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా బూర్గంపాడు అంబేద్కర్ సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. క్రైస్తవుల ఐక్యత వర్ధిల్లాలి.. క్రైస్తవుల పై దాడులు అరికట్టాలి అంటూ నినాదాలు చేశారు.వినత పత్రాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ లో స్టేషన్ ఇన్చార్జికి అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మా ట్లాడుతూ గత మూడు రోజుల క్రితం రాజమం డ్రిలో ప్రవీణ్ ప్రగడాలపై గుర్తుతెలియని దుండ గులు దాడి చేసి ప్రమాదంగాచి త్రీకరించడం దా రుణమన్నారు. దాడికి పాల్పడి వారిని పట్టు కుని కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘట నలు పునరావృతంగా కాకుండా ప్రభుత్వాలు తగు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆల్ పాస్టర్స్ అసోసియే షన్ నాయకులు మెండి భాస్కర్, డి శ్రీను,తాటి మహేష్, డి పెద్దారావు,వి.ఆశీర్వాదం,శెట్టి జాన్సన్,జాన్ మార్క్,జాన్సన్,పాల్ అభిషేక్,ప్రసన్న కుమార్, ఆదినారాయణ,నవీన్, ఆమోస్, వేణు కుమార్, విశ్వాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఇఫ్తార్ విందులో గౌస్ మొయినుద్దీన్



**ఇల్లందు, సూర్య (మెజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు అఖిలభారత కాంగ్రెస్ నేషనల్ కోఆర్డినేటర్ మహమ్మద్ కాజా గౌస్ మొయినుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాంబశివరావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రాజ్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ రహీం ఖురేషిలతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొన్నారు.

## మంజూరు అయిన ట్రాన్స్ఫార్మర్ అమర్చడంలో నిర్లక్ష్యం

**కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి ???**

**మాస్ లైన్ పార్టీ అనుబంధ ప్రగతిశీల మహిళా సంఘం**



**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని మల్లారం కాలనీలో గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మంజూరు అయినటువంటి ట్రాన్స్ఫార్మర్ ని నేటి వరకు అమర్చలేదని మాస్ లైన్ పార్టీ అనుబంధ ప్రగతిశీల మహిళా సంఘం ఆగ్రహం వ్యక్తం చేసారు. శుక్రవారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 15 నెలలు అయినా తమ గ్రామంలో మంజూరు అయినటువంటి ట్రాన్స్ఫారం నీ మల్లారం కాలనీలో పెట్టలేదన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి ప్రతి రోజు పవర్ కట్టింగ్ ఉంటూనే ఉందని తెలిపారు. ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పిస్తామని, ఎటువంటి ఇబ్బందులు రాకుండా పాలిస్తామని మాయమాటలు చెప్పిఅధికారంలోకి వచ్చి ఇప్పుడు కనీసం ప్రజలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. తక్షణమే తమ గ్రామానికి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు గంగాధర్ నాగమణి, సుజాత దాసరి, ఝాన్సీ, భారతి కే, నాగమణి, నాగవల్లి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుకను అడ్డుకున్న ఫారెస్ట్ అధికారులపై దాడికి యత్నం

**చంద్రుతండా సమీపంలో ఘటన...**



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని చంద్రు తండ సమీపంలో ఫారెస్ట్ అధికారులపై అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న అక్రమార్కులను అడ్డుకున్న అధికారులపై దాడికి పాల్పడిన ఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లో కెళ్తే. చంద్రు తండా సమీపంలో ఫారెస్ట్ అధికారులు శుక్రవారం ఎదురుగా వస్తున్న ఇసుక ట్రాక్టర్లు ఆపగా కొందరు పక్కదారి వెంబటి తప్పించుకున్నట్లు తెలిసింది. దీంతో మరికొన్ని ఇసుక ట్రాక్టర్లను అధికారులు వెంబడించగా చంద్రుతండ సమీపంలో వారిపై కొందరు దురుసుగా ప్రవర్తించినట్లు అధికారులు తెలిపారు. ఫారెస్ట్ అధికారులు గ్రామానికి చేరుకొని గ్రామస్తులతో అక్రమంగా ఇసుక రవాణా చేసి కఠిన చర్యలు తీసుకుంటామని, అధికారులపై దాడికి యత్నిస్తే కేసులు పెట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సూర్య
www.suryaa.com
శనివారం 29, మార్చి 2025

# చత్తీస్ ఘడ్‌లో ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి





### ఏప్రిల్ 8న ఇందిరా పార్క్ వద్ద జరిగే ప్రజాధర్నా ను జయప్రదం చేయండి

### సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** చత్తీస్గడ్‌లో ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని, ఏప్రిల్ 8న హైదరాబాదులో సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ నిర్వహించే ప్రజా ధర్నాను విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముద్రించిన వాల్పోస్టర్లను శుక్రవారం ఇల్లెందు బుగ్గవాగు వంతెన సమీపంలోని భగత్ సింగ్ సెంటర్లో ఆవిష్కరించారు. సిపిఐ (ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి మధు,ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం పాల్గొని మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా హత్యాకాండ కు తెగబడుతున్నా యన్నారు. చత్తీస్గడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎంకౌంటర్ ల పేరిట హత్య గావిస్తున్నారని విమర్శించారు. ఈ హత్యాకాండను ప్రత్యేకించి ఆదివాసి జాతిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు, మేధావులు, ఆలోచనపరులు తీవ్రంగా వ్యతిరేకించి ఖండించాలని అన్నారు. ఏప్రిల్ 8న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ప్రజాధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ఐ.క్రిష్ణ, ఎం.శ్రీనివాస్, ఏఐటిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ సూర్ణపాక నాగేశ్వరరావు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,సిపిఐ (ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ ఇల్లందు పట్టణ కార్యదర్శి ఎం డి.రాసుద్దీన్, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు, అరుణోదయ జిల్లా కార్యదర్శి ఎనగంటి చిరంజీవి,ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు డి. మోహన్ రావు, ఎం.మల్లికార్జున రావు, ఎల్.మారుతీ రావు, యనగంటి రమేష్ పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్యాలయాన్ని ముట్టడించిన గుడిసె వాసులు







### సమాధానం చెప్పకుండా వెళ్లిపోయిన ఎంపిడిఓ

### మంచి నీరు అందిస్తామని హామీ ఇచ్చిన మిషన్ భగీరథ అధికారులు

### 4రోజులు గ రిలే నిరాహార దీక్షలు చేసినా ఈ ప్రభుత్వంలో ఫలితం శూన్యం

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరుపేద గుడిసె నివాస మహిళలు నాలుగు రోజులుగా ఎంపీడీవో కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టినప్పటికీ అధికారులు మౌనం వహించి సమాధానం చెప్పకుండా పోలీసులను ఉసిగొలిపి వెళ్లిపోవడం ఈ ప్రభుత్వంలో పేదలపై ఉన్న ప్రేమ ఎలాంటిదో స్పష్టంగా కనిపిస్తుందని సిపిఎం నేతలు పేర్కొంటున్నారు. ఇల్లందు మండలం దేవులపల్లి యాకయ్య నగర్ గుడిసే వాసులు గత నాలుగు రోజులుగా ఇంటి స్థలాల కేటాయింపు, ఇంటి నెంబర్లు, కరెంటు, రోడ్లు, వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఇల్లందు మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలో భాగంగా శుక్రవారం ఎంపీడీవో, మిషన్ భగీరథ కార్యాలయలను ముట్టడించడం జరిగిందని సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ లు వాపోయారు. ఎంపీడీవో రావాలని మండుటెండల్లో నినాదాలు ఇస్తూ బయటనే కూర్చోడం జరిగిందనిఈ క్రమంలో బయటికి వచ్చిన ఎంపీడీవో తమకు సంబంధం లేనట్లుగా కనీసం సమాధానం చెప్పకుండా వెళ్ళిపోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆందోళన విరమింప చేయాలని కోరగా దిక్కు తోచని పరిస్థితిలో నిరుపేద గుడిస మహిళలు రిలే నిరాహార దీక్షలను విరమిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం మంచినీటి సరఫరా కోసం మండుటెండల్లో మిషన్ భగీరథ కార్యాలయం వద్దకు వెళ్లి గుడిసే వాసులు వెళ్లి ఎండలు మండుతున్న తరుణంలో ప్రజల దాహార్తిని తీర్చాలని మిషన్ భగీరథ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో మంచినీటి సరఫరాకు హామీ ఇవ్వడం జరిగిందని,అధికారుల నిర్లక్ష్య వైఖరి సరైనది కాదని సిపిఎం నేతలు అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్ కుమారులు అన్నారు. గత ఆరు సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం పోరాటం నిర్వహించి గుడిసెలు వేసుకున్న పేదలకు కనీస సౌకర్యాలు కల్పించకుండా గుడిసె వాసులతో ఆయా శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సౌకర్యాలు కల్పించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ముఖ్యంగా రెవెన్యూ, ఫారెస్ట్,సింగరేణి అధికారులు దోబుచలా డుతున్నారని అన్నారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ పోరాటం ఇది ముగింపు కాదని దేవులపల్లి యాకయ్య నగర్ లో గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి ఈ ప్రభుత్వం ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నెంబర్లు కేటాయించి కరెంటు సౌకర్యం కల్పించి రోడ్లు నిర్మించి మౌలిక సౌకర్యాలు కల్పించే అంతవరకు పోరాటం జరుగుతూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, వజ్జ సురేష్,వీరభద్రం, వెంకన్న,కౌసల్య,కోటమ్మ, రాజు, నాగమణి, భవాని, రసూలబి, వైకుంఠం, హుస్సేన్, జ్యోతి, కమల తదితరులు పాల్గొన్నారు.

# ఖాజా మొయినుద్దీన్‌ను సన్మానించిన ముస్లిం పెద్దలు



**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) –** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) నేషనల్ కోఆర్డినేటర్‌గా నియమితులైన మహమ్మద్ ఖాజా గౌస్ మొయినుద్దీన్‌ను దో నెంబర్ బస్తి మసీదు పెద్దలు శుక్రవారం గౌస్ నివాస గృహంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రజా నాయకునిగా దినదిన అభివృద్ధి చెందుతున్న గౌస్ మొయినుద్దీన్ భవిష్యత్తులో ఇంకెన్నో పదవులు చేపట్టాలని కాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మహమ్మద్ గౌస్(మాజీ పోలీస్), అఖ్తర్, అంజద్ అలీ, సుల్తాన్,షమీం, మున్నా, సైదులు,నయీమ్ తదితరులు ఉన్నారు.

# దమ్మపేట లాయర్‌ల సంఘ జాయింట్ సెక్రటరీగా లక్కినేని



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** అశ్వారావుపేటకు చెందిన లాయర్ లక్కినేని నరేంద్రబాబు దమ్మపేట బార్ అసోసియేషన్ లాయర్‌ల సంఘ జాయింట్ సెక్రటరీగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గంలో ఆయనను జాయింట్ సెక్రటరీగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లక్కినేని మాట్లాడుతూ న్యాయవాదులు తనపై ఉంచిన ఈ బాధ్యతకు ధన్యవాదాలు తెలిపారు. న్యాయవాదుల సంక్షేమానికి తోడ్పడతానని పేర్కొన్నారు. ఈ ఎన్నిక పట్ల న్యాయవాదులు, లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, రాజకీయ నాయకులు అభినందనలు తెలిపారు.

# ఉద్దీపకంతో ఉజ్వల భవిష్యత్తు


### ఆశ్రమాల్లో'సత్ఫలితాలనిస్తున్న పుస్తకాలు

### ఇంగ్లీష్,గణితంపై పట్టు సాధిస్తున్న గిరిబిడ్డలు

### ప్రాథమిక విద్యపై ఐటీడీఏ పీవో రాహుల్ మార్క్



**భద్రాచలం ఐటీడీఏ, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ముందు చూపుతో ప్రవేశపెట్టిన ఉద్దీపకం వర్క్ బుక్ లు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిన నేపథ్యంలో గిరి బిడ్డలు ఎక్కడ కూడా విద్యాపరంగా ఇబ్బంది పడకుండా పునాది స్థాయిలో బలమైన స్టాండర్డ్స్ ను ఇవ్వాలనే సంకల్పంతో భద్రాచలం ఐటిడిఏ ఈ ఉద్దీపన పుస్తకాలను రూపొందించింది. 3,4,5 తరగతుల వారికి గణితము, ఇంగ్లీష్ వర్క్ బుక్కులను నిష్ణాతులైన టీచర్ల చేత తయారు చేపించారు. బొమ్మలతో కూడిన ఈ పుస్తకాలకు గిరి బిడ్డలు సులభంగా నేర్చుకోవడానికి వీలుగా తయారు చేశారు. కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగా హారాలు ఇలా అనేక కృత్యాలను పిల్లలు అవలీలగా నేర్చుకొని చక్కని అభ్యాసనాలను పొందుతున్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉద్దీపకం పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. తద్వారా ప్రాథమిక పాఠశాలలో కింది తరగతిలో అన్ని సబ్జెక్టులో పిల్లలు రాణించేలా గట్టి ప్రయత్నం జరుగుతోంది. ప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి చదివే పిల్లలకు రెండవ తరగతి పాఠ్యాంశాలు చదివే పరిస్థితి లేదని, 2018 నుంచి విద్యా ప్రమాణాలు కుంటుపడుతున్నాయని దీనిపై చక్కని ఆలోచన చేయాలని అసెంబ్లీలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉద్దీపనం అనే నూతన పుస్తకాల ఆవిష్కరణ ద్వారా ప్రాథమిక విద్యలో పటిష్ట పునాది పడుతుండం పట్ల సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తం అవుతుంది. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్ తీసుకుంటున్న విద్యాపరమైన సంస్కరణలు సత్ఫలితాలు ఇస్తుండటం పట్ల పలువురు అభినందనలు తెలుపుతున్నారు.




# కాకతి గోపయ్య 17వ వర్ధంతి

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక ఇందిరానగర్ శాఖ మాజీ సిపిఐ కార్యదర్శి కాకటి గోపయ్య 17వ వర్ధంతి వేడుకలను శుక్రవారం సిపిఐ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కాకటి గోపయ్య స్తూపానికి పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్ లు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపయ్య చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఇందిరానగర్ లో మంచినీరు, సమస్య విద్యుత్, రేషన్ కార్డుల కొరకు అనేక పోరాటాలు చేసి పేదల పక్షాన నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాకటి గోపయ్య భార్య కాకటి భద్రమ్మ, కుమారులు ఎల్లెందర్, రమేష్, రమిత, మాజీ సర్పంచ్ పాయం లలిత, చింతల సరోజ, నట్టా విజయ, వీరారెడ్డి, అంజయ్య గౌడ్, ఈర్ల రవి, మారబోయిన గట్టయ్య, రమేష్, అఫ్జల్, వలి తదితరులు పాల్గొన్నారు.




# వారపు సంత వేలం



**అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్)–** అశ్వాపురం మేజర్ గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో గ్రామపంచాయతి స్పెషల్ ఆఫీసర్ గంటా వరప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం వారపు సంత వేలం నిర్వహించారు. ఈ వారపు సంతవేలంలో 36 మంది పాల్గొనగా కుంజా ప్రసాద్ రావు రూ 5లక్షల 80వేలకు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతి సెక్రటరీ దాసరి మల్లేశం, పంచాయతి సిబ్బంది, గిరిజన దారులు పాల్గొన్నారు.

# పేట కేంద్రంగా డిఎస్పీ కార్యాలయం ఏర్పాటు చేయాలి

## సిఎం రేవంత్‌రెడ్డిని వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట, సూర్య(మేజర్‌న్యూస్)–** స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తెలంగాణ సెక్రటిరియేట్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సిఎంను కలిసిన జారె నియోజకవర్గంలో శాంతిభద్రతలు మరింత మెరుగుపరచడం కొరకు ఐదు మండలాలను కలిపి డిఎస్పీ కార్యాలయం ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న అశ్వారావుపేట, దమ్మపేట సిఐ కార్యాలయాన్ని కొనసాగించాలని, అలాగే నూతనంగా చండ్రుగొండ, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి మండలాల పరిధిలో సిఐ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు. కాగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# వర్ఫ్‌బోర్డ్ భూములపై కేంద్ర ప్రభుత్వ విధానాలపై జమా మసీద్ కమిటీ నిరసన



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు వర్ఫ్ బోర్డు భూములను ధ్వంసం చేస్తూ సివిల్ కోడ్ ను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ప్రకటన ను వ్యతిరేకిస్తూ శుక్రవారం జమా మసీదులో అశ్వాపురం మండల కమిటీ పిలుపుమేరకు మండలంలో ఉన్నటువంటి ముస్లిం సోదరులు నమాజ్ అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో భాగంగా జమా మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్ గంజు షాహిద్, ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు ఎస్కే ఖదీర్, జనరల్ సెక్రెటరీ ఎండి రఫీ ఖాన్ ఆర్గనైజర్ సెక్రెటరీ ఎండి అమర్ జమా మసీద్ కమిటీ సభ్యులు,జామ మస్జీద్ కమిటి సభ్యులు ముస్లిం మైనార్టీ మండల కమిటీ సభ్యులు అశ్వాపురం మండల ముస్లిం సోదరులు కలిసి నిరసన వ్యక్తం చేసారు.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు వేగవంతం చేయాలి

## హౌసింగ్ పిడి జి శంకర్



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని హౌసింగ్ పీడీ జి శంకర్ అన్నారు. శుక్రవారం ఆయన పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన మండల పరిధిలోని ఊటుపల్లి పంచాయతీ గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపికైన లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఇళ్ల నిర్మాణం గురించి పలువురికి సలహాలు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట హౌసింగ్ ఏఈ రాము ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి పంచాయతీ కార్యదర్శి సురేష్ గ్రామ పెద్దలు కట్టా శివ, పోట్రూ వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

# జర్నలిస్టులకు మద్దతు తెలిపిన చాంబర్ ఆఫ్ కామర్స్ నేతలు

## జర్నలిస్టులకు ఉచితంగా ఇంటి స్థలాలు ఇవ్వాలి

## పల్లపోతుశ్రీనివాస్




**కొత్తగూడెం అర్బన్ సూర్య, (మేజర్‌న్యూస్) –** జర్నలిస్టులు సొంత ఇంటి స్థలాల కోసం చేస్తున్న నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ కొత్తగూడెం నాయకులు. పట్టణంలోని గంగాబిషన్ బస్తీలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న శిబిరాన్ని సందర్శించు తమ సంఘీభావాన్ని తెలిపారు.ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు పల్లబోతు శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొంతకాలంగా వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు తమకు ఇండ్ల స్థలాలు కావాలంటూ కోరుకోటం న్యాయమైందన్నారు. గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేసినప్పటికీ, ఎన్నికలు వచ్చి ప్రభుత్వం మారడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి జర్నలిస్టులో ఇళ్లస్థలాలు ప్రక్రియ ను కొనసాగించాలని నిరసన దీక్ష చేయడం జరుగుతుందన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని కొత్తగూడెం పట్టణంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఉచితంగా ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ పట్టణ అధ్యక్షులు కొదుమూరు శ్రీనివాస్ రావు, పల్లపోతు సాయిబాబు, కంభంపాటి రవి, మిమిక్రీ రమేష్, ముక్క మధు, ఆర్కే జోకో టియా, సీనియర్ జర్నలిస్టులు కల్లోజు శ్రీనివాసరావు, ఈదుర్గ, ప్రవీణ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా రెండు మోటార్ యూనియన్ల విలీన సభ

## తోడేటి నాగేశ్వరరావు, ఏపూరివీరభద్రం






**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్)–** తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్, తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియు అనుబంధం రాష్ట్ర స్థాయి విలీన సభ శుక్రవారం ఇల్లందు లో పెన్షనర్ల భవన్ లో జరిగింది.జెండా ఆవిష్కరణను సంఘం రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం రెండు మోటార్ యూనియన్ల రాష్ట్ర అధ్యక్షులు ఏపూరి వీరభద్రం,తోడేటి నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన సభలో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఐ.కృష్ణ, ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో 12కోట్ల మంది మోటార్ కార్మికులు పనిచేస్తున్నారని వీరికి చట్టబద్ధ హక్కులు,సౌకర్యాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో ఆటో,మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సంఘం ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేసినప్పటికీ ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలేదని విమర్శించారు.ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ 12వేలు తక్షణం చెల్లించాలని,నిరుపేద ఆటో మోటార్ కార్మికులకు ఇందిరమ్మ పథకం కింద డబుల్ బెడ్ రూములు కేటాయించాలని డిమాండ్ చేశారు.2013లో చీలిన మోటార్ యూనియన్లు శుక్రవారం నుండి ఒకే యూనియన్‌గా ఏర్పడుతుందని అన్నారు.మోటార్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్తులో అనేక పోరాటలు చేయవలసిన అవసరం ఆసన్నమైందని వారన్నారు.ఈ సభలో తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డి.రాసుద్దీన్,తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఈ.నరేష్, ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి తదితరులు ప్రసంగించారు.సభ ప్రారంభంలో అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు.ఈకార్యక్రమంలో మోటార్ యూనియన్ల రాష్ట్ర నాయకులు ఎం మల్లికార్జునరావు, డి మోహన్ రావు, ఎల్ మారుతిరావు, పోలెబోయిన కిరణ్, కోరం మంగ్ల, రామ్ సింగ్, రామిరెడ్డి, రవి, ఇక్కిరి సిద్ధులు, యనగంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు మంత్రిపదవుల్లో స్థానం కల్పించాలి

## ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాదిగ జే.ఏ.సి.



**ఇల్లందు సూర్యా (మేజర్ న్యూస్)–** మాదిగలకు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాదిగ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి మాదిగ, ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక 13వ వార్డు కొత్త కాలనీలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. యస్.సి.వర్గీకరణలో మాదిగలకు 9% రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి,ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు సముచిత స్థానం కల్పించి అసెంబ్లీలో యస్.సి.వర్గీకరణకు చట్టం, సామాజిక న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎం.పి.స్థానాలలో మాదిగలకు చట్ట సభలలో అవకాశం కల్పించలేదని,అందుకే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశం కల్పించాలని కోరారు. అదేవిధంగా హైదరాబాద్ లో ఎం.యల్.సి.స్థానానికి ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ ఉద్యమకారుడు మాదిగ జాతి ఉద్యమ కారుడు తెలంగాణ తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డా.పిడమర్తి రవికి అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రిని కోరినారు. మాదిగ జేఏసీ రాష్ట్ర కమిటీ లో గాని జిల్లా కమిటీలో గాని మహిళ విభాగం ఇక్కడ లేదని, భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలు గా చెప్పుకుంటున్న బొప్పి భాగ్యలక్ష్మి ని మహిళ అధ్యక్షురాలు పదవి నుంచి తొలగించడం జరిగిందనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ అధ్యక్షులు గుండేటి రాజలింగు మండల గౌరవ అధ్యక్షులు ఇసుకల వెంకన్న నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన సిపిఎం, సిఐటియు పోరాటం



**ప్రభుత్వ హాస్పటల్ మార్చురీ ముందు ఐదు గంటల పాటు కొనసాగిన ధర్నా..**

**ధర్నాతో దిగివచ్చిన అధికారులు..**

**మృతుల కుటుంబాలకు రూ 10 లక్షల నష్ట పరిహారం**

**దహన సంస్కారాలకు తక్షణ సహాయం రూ లక్ష అందజేత..**

**ప్రభుత్వం నుండి మృతుల కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు..**

**కుటుంబానికి ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగం**

**పిల్లల చదువులు ప్రభుత్వం బాధ్యత..**

**బిల్డింగు కూలిన ఘటనపై విచారణ జరిపిస్తాం..**

**ఎమ్మెల్యే వెంకట్రావు హామీతో ధర్నా విరమణ..**

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–** గత రెండు రోజులు క్రితం భద్రాచలం పట్టణంలోని సూపర్ బజార్ సెంటర్లో కుప్పకూలిన ఆరంతస్తుల భవనం శిలాల కింద మృతి చెందిన బిల్డింగ్ రంగం కార్మికులను ఆదుకోవాలని, ఇంటి యజమానిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని, చట్టానికి విరుద్ధంగా అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం,సిఐటియు, సామాజిక సంఘాల నేతృత్వంలో ప్రభుత్వ హాస్పటల్ మార్చురి గది ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. గుర్తుచప్పుడు కాకుండా పోస్టుమార్టం చేసే ప్రయత్నాన్ని ఆందోళనకారులు అడ్డుకోవడం జరిగింది. మృతుల కుటుంబాలకు సహాయం అందిన తర్వాతనే పోస్టుమార్టం చేయాలని ఐదు గంటల పాటు ధర్నా కొనసాగింది. దాంతో భద్రాచలం ఆర్డీవో మరియు ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు ఆందోళన ఆందోళనకారుల వద్దకు వచ్చి పోలీసులు, అధికారులు సిపిఎం నాయకత్వంలో అఖిలపక్ష పార్టీలు సామాజిక సంఘాలు కలిసి ఇంటి యజమానితో చర్చించి ఒక్కో కుటుంబానికి రూ 10 లక్షలు నష్టపరిహారం ఇచ్చే విధంగా కృషి జరిగింది. దహన సంస్కారాలకు తక్షణ సహాయంగా కుటుంబానికి లక్ష రూపాయలు అందించడం జరిగింది.ప్రభుత్వపరంగా అందవలసిన సహాయం ఎమ్మెల్యే కృషి ద్వారా చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే వెంకట్రావు హామీ ఇచ్చారు.అదే విధంగా మృతుల కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటికో ఔట్సోర్సింగ్ ఉద్యోగం, పిల్లల చదువులకు ఉచిత విద్య అందుటం జరుగుతుందని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో కార్మిక సంఘం సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ. జె.రమేష్ పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పట్టణ కమిటీ సభ్యులు ఎస్ భూపేంద్ర ఏ రత్నం ఎమ్మార్పీఎస్ నాయకులు అలవాల రాజా, టిఆర్ఎస్ నాయకులు సునీల్, మాస్ లైన్ శివప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవాబు తిరుపతిరావు రమాకాంత్ వెంకట్ రెడ్డి ఇతర సామాజిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 29 మార్చి 2025

# సీనియర్ ఉద్యోగుల అనుభవాలను యువ ఉద్యోగులకు అందించాలి ...

## – జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, –నిష్పక్షపాతంగా పని చేయడం అధికారుల దృక్పథం కావాలి

## –6 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన ప్రస్థానం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్










**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సీనియర్ ఉద్యోగుల అనుభవాలను యువ ఉద్యోగులకు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి మార్చి నెలలో పదవి విరమణ పొందుతున్న 6 మంది సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన ప్రస్థానం కార్యక్రమంలో పాల్గొన్నారు.మార్చి నెలలో జిల్లా వైద్యారోగ్య శాఖ పరిధిలో కొణిజెర్ల ఎం.పి.హెచ్.ఎస్. వద్ద ఫార్మాసిస్టుగా పని చేస్తున్న ఎం. మల్లిఖార్జున రావు, సర్వే ల్యాండ్ రికార్డ్ డిఎంయూ కార్యాలయంలో డిప్యూటి ఐఓఎస్ గా పని చేస్తున్న డి. బాలాజి, ఈఈ ఆర్ అండ్ బీగా పని చేస్తున్న ఎం. బాల హేమలత, తిరుమలాయపాలెం మండల తహసిల్దార్ గా పని చేస్తున్న పి. రామకృష్ణ, డిఆర్డిఏలో ఈఓ డ్వాక్రాగా పని చేస్తున్న ఎన్. సత్యవతి, ఖమ్మం ఎస్సీ బాలికల హాస్టల్లో కుక్ గా పని చేస్తున్న సిహెచ్. రాధ పదవి విరమణ పొందుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల ప్రస్థానం వివరాలను ఆరా తీశారు. ఉద్యోగం రాక ముందు ఏం చేశారు.

ఉద్యోగం ఎలా వచ్చింది? ఎక్కడెక్కడ ఉద్యోగం చేశారు, విధి నిర్వహణలో సాధించిన ఘనతలు, మంచి జ్ఞాపకాలు, కుటుంబ నేపథ్యం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.నేడు పదవి విరమణ పొందుతున్న ఆరు మంది సిబ్బందిలో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులతో గత 8 నెలలుగా దగ్గర ఉండి పని చేసే అవకాశం తనకు లభించిందని కలెక్టర్ తెలిపారు. పదవి విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించారని, నిర్విరామంగా పని చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రతి ఉద్యోగికి పదవి విరమణ లభిస్తుందని, ప్రస్తుతం పరిపాలనలో మనకు గట్టి పునాది ఉందంటే, మన పూర్వీకులు చేసిన కష్ట ఫలితమని అన్నారు. ప్రతి నెలా పదవి విరమణ పొందే సిబ్బందికి మన జిల్లాలో ఘనంగా వీడ్కోలు పలకడంతో పాటు వారి అనుభవాలను ముందు తరాల సిబ్బందికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

అధికారులు కాలానుగుణంగా మార్పు చెందాలని అన్నారు. ఒకప్పుడు అధికారులకు మాత్రమే తెలిసిన ప్రభుత్వ కార్యక్రమాల నిబంధనలు, పరిజ్ఞానం నేడు అందరికి అందుబాటులోకి వచ్చిందని అన్నారు. నిష్పక్షపాతంగా పని చేయడం అధికారుల దృక్పథం కావాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు పదవి విరమణ పొందుతున్న వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రిటైర్మెంట్ పొందే ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు పాల్పడ్డ బీహార్ వాసి

## – రైస్ మిల్లులో అమాలీగా పనిచేస్తున్న మృతుడు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**




బీహార్ రాష్ట్రానికి చెందిన అమాలి కార్మికుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలంలోని అడవి మల్లెల గ్రామ పరిధిలోని శ్రీ సాయి లక్ష్మి శ్రీనివాస బాయిల్డ్ రైస్ మిల్లులో కొందరు బిహార్ రాష్ట్రానికి చెందిన కొందరు యువకులు మేస్త్రి పంచన్ కుమార్ ద్వారా అమాలీలుగా పనిచేస్తున్నారు. అమాలి కార్మికులలో ఒకడైన రామ్ కుమార్ (21) మామిడి తోటలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బీహార్ రాష్ట్రం కాగారియా జిల్లా జాంతా గ్రామానికి చెందిన రామ్ కుమార్ అనే యువకుడు 27 వ తేదీ మధ్యాహ్నం నుండి కనిపించకపోవడంతో కోదాడలో ఉన్న తన అన్న దగ్గరికి వెళ్లి ఉంటాడని తోటి అమాలీలు భావించారు. ఈ క్రమంలో 28 తారీఖున ఉదయం కోదాడలోని తన అన్నకు ఫోన్ చేసి రాంకుమార్ మీ వద్దకు చేరుకున్నాడా అని ఆరతీయగా రాలేదని తెలపడంతో తోటి ఆమాలీలు రైస్ మిల్లు చుట్టుపక్కల గాలించారు. మిల్లు వెనక వ భాగంలో మామిడి తోటలో చెట్టుకి ఉరివేసుకొని కనిపించడంతో వి ఎం బంజర్ పోలీసులకు సమాచారం అందించారు. విఎం బంజర్ ఎస్ ఐ కే వెంకటేష్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి రామ్ కుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. రైస్ మిల్లులలో మైనర్లుతో అమాలీలుగా పని చేయించుకుంటున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

# రేషన్ దొంగలు పట్టివేత...

## –కేసు చేధించిన కల్లూరు పోలీసులు

## – అభినందించిన ఏసీపీ....

**కల్లూరుమార్చి28(సూర్య న్యూస్):**
మార్చి 16వ తేదీన చిన్న కోరుకొండి గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు చౌక దుకాణం నుండి 180 బస్తాల రేషన్ బియ్యాన్ని దొంగలించడం జరిగింది.రేషన్ బియ్యం డీలర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు, రేషన్ దొంగలను పట్టుకుని బియ్యాన్ని రికవరీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ రఘు మాట్లాడుతూ వైరా మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన ఓర్సు హనుమంతరావు, ఓర్సు కృష్ణ,ఓర్సు దొర అను వ్యక్తులు సులభ పద్ధతిలో డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో చుట్టుపక్కల గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని కొంటూ, వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో మార్చి 16న చిన్న కోరుకొండి గ్రామం చౌక దుకాణం నందు రేషన్ బియ్యాన్ని భద్రపరచడాన్ని గమనించి, రాత్రికి రాత్రే 180 బస్తాలు రేషన్ బియ్యాన్ని దొంగలించారు. దాచాపురం గ్రామానికి చెందిన ఉదయ్, చందు, గరిడేపల్లి జగదీష్ లను కూలికి మాట్లాడుకుని జగదీష్ వ్యాన్ తో పాటు, ఇంకొక వాహనం అశోక్ లేలాండ్ వ్యాన్ ద్వారా తరలించారు. గతంలో తమకు అక్రమ బియ్యాలకు మద్దతుగా ఉన్న ఎన్టీఆర్ జిల్లా నెమలి గ్రామానికి చెందిన కూరాకుల మురళి ఇంటి వద్ద 110 బస్తాలను, గంపలగూడెం మండలం వినగడప గ్రామ శివారు కోళ్ల ఫారం యజమాని కాంతా రెడ్డికి 30 క్వింటాలను 50 వేల రూపాయలకు విక్రయించారు. వత్సవాయి మండలం లింగాల గ్రామానికి చెందిన నర్సింహారావు అనే వ్యాపారికి 35 క్వింటాళ్ల బియ్యాన్ని 60 వేల విక్రయించినట్లు ఒప్పుకున్నారు. ఈ విషయాన్ని విశ్వసనీయ సమాచారం మేరకు సిఐ ముత్తు లింగయ్య, ఎస్సై డి. హరిత, పోలీసు సిబ్బంది శుక్రవారం నెమలి గ్రామంలోని కూరాకుల మురళి ఇంటి వద్ద అమ్మేందుకు సిద్ధంగా ఉన్న బియ్యాన్ని స్వాధీన పరచుకోవడం జరిగింది. అక్కడే ఉన్న ఓర్సు హనుమంతు, గరిడేపల్లి జగదీష్, సాయి, నల్లబోతుల ఉదయ్, కూరాకుల మురళిలను అరెస్టు చేయడం జరిగింది. వారు వ్యసనాలకు ఖర్చుపెట్టి , మిగిలిన 30 వేల రూపాయలు, 35 క్వింటాల రేషన్ బియ్యం, ఒక అశోక లేలాండ్ వాహనం, 110 కాళీ గోనెసంచులను జప్తు చేయడం జరిగింది. పరారీలో ఉన్న ఓర్సు దొర, చందు, మరియు కాంతారెడ్డి, నరసింహారావు ల కోసం ప్రత్యేక బృందంతో గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రేషన్ బియ్యం దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ ముత్తు లింగయ్య, ఎస్సై హరిత, పోలీసు సిబ్బంది ని సీపీ అభినందిచినట్టు ఏసీబీ రఘు తెలిపారు. కేసునుచేధించిన పోలీస్ సిబ్బందికి రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమం గురించి ఆయన మాట్లాడుతూ చెడు వ్యసనాలకు అలవాటై, నేరాలు చేసే వారిని ఉపేక్షించేది లేదని, గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే పోలీసు వారికి సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు.


మీడియా సమావేశంలో ఏసీపీ


సిబ్బందికి రివార్డు ఇస్తున్న ఏసీపీ

పట్టుకున్న రేషన్ బియ్యం


# విద్యతోనే మనకు అస్తిత్వం సాధ్యం.....

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ప్రతిరోజు విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలి**

**-టీచర్లు, తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గౌరవించాలి**

**-జవహర్ నవోదయ విద్యాలయం వార్షిక దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**









**ఖమ్మం/కూసుమంచి, మార్చి -28:సూర్యమేజర్ న్యూస్ః-**
విద్యతోనే మనకు అస్తిత్వం లభిస్తుందని, మన జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలం పాలేరు లోని జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించిన వార్షిక దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అందరికీ విద్య అందించేందుకు మన దేశంలో సుదీర్ఘ పోరాటాలు జరిగాయని, గతంలో రాజుల కొడుకులకు, ప్రముఖులకు మాత్రమే చదువుకునే అవకాశం ఉండేదని తెలిపారు. చదువు లేకపోతే మన అస్తిత్వం కోల్పోతామని, ప్రతి చిన్న అంశంలో ఇతరులపై ఆధాం పడి జీవించాల్సి ఉంటుందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1950 నుండి అందరికీ సమానంగా చదువు దక్కాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం ఆలోచన చేపట్టిందని అన్నారు. మన జీవన ప్రమాణాలు పెంచుకునేందుకు విద్య తప్పనిసరి అని కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం మనం బాగా చదువుకుంటే భవిష్యత్తులో మన అమ్మా, నాన్నలను బాగా చూసుకోవచ్చని అన్నారు. గతంలో తల్లిదండ్రులకు వివిధ కారణాల వల్ల చదువుకునే అవకాశం లభించలేదని, ప్రస్తుతం మనకు నవోదయ పాఠశాల వంటి అద్భుతమైన చోట చదువుకు నేవిద్యార్థులు వారి అమ్మా నాన్నలకు, టీచర్లకు అత్యధికంగా గౌరవం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. మనకు విద్యాబుద్ధులు అందించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ టీచర్లు బోధిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులకు ఆరోగ్యం బాగా లేకపోయినా పిల్లల కోసం పని చేస్తారని, మనం ఏం చేసినా వారి రుణం తీర్చు కోలేమని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులంతా పుస్తకాలు చదివే అలవాటు అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు ఒక గంట సమయం పుస్తకాలు చదివేందుకు కేటాయించాలని, పరీక్షల కోసం కాకుండా విజ్ఞానం కోసం చదవాలని కలెక్టర్ తెలిపారు. ఫోన్లతో గడిపే సమయాన్ని పూర్తిగా తగ్గించుకోవాలని , సామాజిక మాధ్యమాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.మనం రెగ్యులర్ గా చదవడం అలవర్చు కుంటే క్రమశిక్షణ, మంచి ప్రవర్తన ఏర్పడుతుందని అన్నారు. కఠినమైన ప్రవేశ పరీక్షకు ఉత్తీర్ణత సాధించి నవోదయ విద్యాలయాల్లో సీటు సాధించారని అన్నారు. మనకు లభించిన అవకాశం ద్వారా మరో నలుగురికి ఎలా సహాయపడాలి అనే ఆలోచన చేయాలని, ఇతరులను ఎప్పుడు చిన్నచూపు చూడవద్దని కలెక్టర్ తెలిపారు. జీవితంలో మన లక్ష్యాలను సాధించిన తర్వాత సమాజంలో మరో నలుగురు అభివృద్ధి చెందేందుకు మనమంతా సహకారం అందించాలని, ఇతరులకు సహాయం చేయడంలో వచ్చే సంతృప్తి మనం ఎంత ఎత్తుకు ఎదిగిన దక్కదని కలెక్టర్ తెలిపారు. మనం జీవితం ఎలా గడిపాం అనే దానిపై చరిత్రలో మనకు స్థానం లభిస్తుందని అన్నారు. పాఠశాలలో స్నేహితులు ఒకరికి మరొకరు చదువులో సహాయం చేసుకోవాలని, ఒకరు బలహీనంగా ఉన్న పాఠ్యాంశాలను మరొకరు బోధించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులంతా భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగి దేశానికి గొప్ప పేరు తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా వివిధ అంశాలలో విజేతలకు కలెక్టర్ జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ వెంకట రమణ, పేరెంట్ టీచర్స్ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

---

# రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక...

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**








**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పవిత్రమైన రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం నగరంలోని సీక్వెల్ ఫంక్షన్ హాల్ లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, రంజాన్ వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం మత పెద్దలను కోరారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలో వచ్చాక రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. హిందువులు సైతం రంజాన్ వేడుకల్లో పాల్గొనడం అభినందనీయమని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎటువంటి భేదాలు లేకుండా ప్రజలంతా కలిసి, మెలిసి ఉంటారని, భవిష్యత్తులో కూడా సోదర భావంతో అందరం కలిసి జీవించాలని అన్నారు. నూతన షాదీఖానా మత పెద్దల అభీష్టానం మేరకే నిర్మిస్తామని అన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖర్జూర పండును స్వయంగా తినిపించారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ముస్లిం మత పెద్దలు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, ముస్లిం మత పెద్దలు, పాల్గొన్నారు.

---

# సర్వమత సమ్మేళనం రంజాన్

**- 400 మంది పేద మహిళలకు రంజాన్ తోఫా.**

**- రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మట్ట.**




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
కమల్ మిత్ర ఆటో కన్సల్టేన్సీ ,కమల్ మిత్ర బజాజ్ షో రూమ్ ,కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా, రెహ్మద్ పాషా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణం లోని సుమారు 400 మంది ముస్లిం కుటుంబాల మహిళలకు మరియు పేద హిందూ కుటుంబ మహిళలకు మతాతీతంగా శుక్రవారం నాడు అందరికీ రంజాన్ " తోఫా " ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ చేతుల మీదుగా అందించడం జరిగింది.

ప్రతి సంవత్సరం రంజాన్ పండుగ సందర్భంగా పేద కుటుంబాలకు సహాయం అందిస్తున్నానషాకీర్ కుటుంబ సభ్యులకు డాక్టర్ మట్టా దయానంద్ ధన్యవాదములు తెలిపినారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద విజయకుమార్ సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలు కు ముందుగా పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, మహిళలు పాల్గొన్నారు..

---

## ఎంబీఏ సర్టిఫికెట్ అందుకున్న లయన్ ఏపూరి సాయి సుస్మిత

**వైరా సూర్యమేజర్ న్యూస్ః-**





దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన రిలయన్స్ కంపెనీ అధినేత ముఖేష్ అంబానీ అనుబంధ సంస్థ ముంబై (జియో) జియో యూనివర్సిటీలో యం.బీ.ఏ.డిజిటల్ మార్కెటింగ్ & మీడియా కమ్యూనికేషన్స్ లో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యను పూర్తిచేసిన ఏపూ రి సాయి సుస్మిత కు ముంబై జియో ఇన్స్టిట్యూట్లో ఎంబీఏ సర్టిఫికెట్ పట్టాను అందుకున్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ & సేల్స్ ఫోర్స్ సీఈవో అరుంధతి భట్టాచార్య జియో యూనివర్సిటీ ఛాన్స్ లర్ పద్మ విభూషణ్ ఆర్ ఏ మసీల్ కర్ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ దీపక్ సుస్మితకు అందించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన రిలయన్స్ కంపెనీ అధినేత ముఖేష్ అంబానీ జియో యూనివర్సిటీలో ఎంబీఏ సర్టిఫికెట్ అందుకున్న సుస్మితను పలువురు లయన్స్ సభ్యులు అభినందించారు అభినందించిన వారిలో ఫాస్ట డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ జీఎస్టీ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు వెంకటేశ్వరరావు సెక్రటరీ అబ్బూరి రమేష్ లగడపాటి ప్రభాకర్ రావు మాదినేని సునీత డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి వీరారెడ్డి కట్ల సురేష్ రంగా సత్యనారాయణ చెరుకూరి శ్రీనివాసరావు మిట్టపల్లి సత్యంబాబు నూకల ప్రసాదరావు కొమిరిశెట్టి శ్రీధర్ మిట్టపల్లి రమణ తదితరులు అభినందించారు.

---


## బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియ జేయునది ఏమనగా *రావులపాటి మేఘన, తండ్రి : నాగేశ్వరరావు, వయస్సు : 27 సం.లు, వృత్తి : ప్రైవేట్ ఉద్యోగి, నివాసం : ఇ.నెం. 1-17, ముదిగొండ గ్రామం & మండలం, ఖమ్మం జిల్లా నివాసిని,* తేది : 25-12-2024న మధ్యాహ్నం 2 గంటల సమయంలో మా ఇంటి నుండి ముదిగొండ జిరాక్స్ సెంటర్‌కు వస్తుండగా మార్గమధ్యలో మోటారు సైకిల్ ట్యాంకు కవర్‌లో ఉన్న ఒరిజినల్ పాస్‌పోర్టు నెం. **ఎం7423947 (తేది 17 మార్చి, 2015 నుండి 16 మార్చి, 2025)** గలది జారిపోయినది. ఎంత వెతికిన దొరక లేదు. ఇట్టి పాస్‌పోర్టు ఎవరికైనా దొరికినచో ఈక్రింది అడ్రస్‌కు ఇవ్వగలరు. తగిన పారితోషికము ఇవ్వబడును.

**రావులపాటి మేఘన,**
ముదిగొండ గ్రా. &మం., ఖమ్మం జిల్లా.
సెల్ : **9912230300**

# వేసవిలో ప్రజలు, కూలీలు, కార్మికులు అప్రమత్తంగా ఉండాలి...

## -వడదెబ్బ లక్షణాలు గురించి ప్రజలకు అవగాహన..., -ఎర్రగుంట పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక..








**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**

వేసవి సీజన్ ప్రారంభంతోనే ఎండలు మండిపోతున్నాయి ఉష్ణోగ్రత 38 డిగ్రీలు దాటుతుంది ప్రజలు ఎండ వేడిని తట్టుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బకు గురై వాంతులు విరోచనాలతో ఆస్వస్థకు గురయ్యే అవకాశం ఉంది.

ప్రజలు ముందస్తు చర్యలు తీసుకోవాలని లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి చికిత్స పొందితే ప్రాణాపాయ పరిస్థితి నుండి బయటపడవచ్చు అని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సూచిస్తున్నారు.. శుక్రవారం మండల పరిధిలోని శాంతినగర్లో జరుగుతున్న ఉపాధి హామీ కూలీల వద్దకు ఎర్రగుంట పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక సిబ్బందితో కలిసి వెళ్లి వడదెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వడదెబ్బ లక్షణాలు:- శరీరం అధిక ఉష్ణోగ్రత అనగా 40 డిగ్రీల సెంటిగ్రేట్ అంతకంటే ఎక్కువ ఉండటం ఆందోళన గందరగోళం హడావుడిగా ఉండటం., చెమటలు లేకపోవడం వల్ల చర్మం వేడిగా పొడిగా మరియు ఎర్రబ డినట్లుగా ఉండటం, నాడీ హృదయ స్పందన వేగంగా ఉండటం, శ్వాస నెమ్మదిగా తీసుకోవడం, తీవ్రమైన తలనొప్పి, వికారం లేదా వాంతులు అనిపించడం, అధిక లక్షణాలు అనిపిస్తే మూర్ఛ స్పృహ కోల్పవడం పిలిచిన స్పందించ కపోవడం కోమా వంటి లక్షణాలు ఉంటాయి.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు:-**

వేడి వాతావరణం లోకి వెళ్ళేటప్పుడు నీరు ఎలక్ట్రోలైట్స్ అధికంగా ద్రావణాలను తీసుకోవడం, శరీరానికి గాలి తగిలేటట్టు వదులుగా ఉండే దుస్తులు ధరించాలి, ఎండలో పనిచేసేవారు మధ్య మధ్యలో విరామం తీసుకుని శరీరాన్ని చల్లపరచడానికి నీడ ప్రదేశాల్లో విశ్రాంతి తీసుకోవాలి, శరీరం యొక్క ఉష్ణోగ్రత ఫేమస్ సాయం గమనించుకొని వైద్యుల సలహాలు పాటించి వడదెబ్బ నుండి జాగ్రత్తలు తీసుకోవాలి..

**ముందస్తు చర్యలు చేపడుతున్నాం -వైద్యాధికారి ప్రియాంక:-**

వేసవికాలం దృశ్య ప్రజలు కూలీలు కార్మికులకు వడదెబ్బ తగలకుండా వైద్య సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఎండ తీవ్రతను బట్టి ప్రజల అప్రమత్తంగా ఉండాలని, పిల్లలు వృద్ధులకు నీరు ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకునే విధంగా చర్యలు చేపడుతూ, ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు బయటకు పంపించవద్దని సూచించారు.

వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేస్తున్నారని తెలిపారు. వడదెబ్బ తగిన లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

# సంస్థ పరిరక్షణ- కార్మికుల సంక్షేమం కోసమే సమ్మె

**-హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యం**

**-సమస్యల పరిష్కారం దిశగా ఆలోచన చేయని యజమాన్యం**

**-ఆర్టిసి జేఏసి నేతలు**

**ఖమ్మం సూర్య బ్యూరో:**

ఆర్టిసి సంస్థ పరిరక్షణ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా సమ్మెకు సిద్ధమవుతున్నట్లు ఆర్టీసి -జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు స్పష్టం చేశారు. ఆర్టిసి కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం -ఆలోచన చేయడం లేదని సమస్యల పరిష్కారంలోనూ, హామీల అమలులోనూ ప్రభుత్వం వైఫల్యం చెందిందని వారు ఆరోపించారు. ఆర్టిసి జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం రీజియన్ సమావేశం శు క్రవారం ఖమ్మం గిరిప్రసాద్ -భవన్లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో జేఏసి ఛైర్మన్ వెంకన్న మాట్లాడుతూ ఆర్టిసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతన సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకునే దిశగా ఈ ప్రభుత్వం లేదన్నారు. ఆధునీక సౌకర్యాలతో ఆర్టిసి అభివృద్ధి చేస్తామని చెప్పి అందుకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహా రిస్తుందని వెంకన్న తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సులను తెచ్చి -ఆర్టిసిని ప్రైవేట ం పరం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఆర్టిసి కార్మికుల సమస్యలకు -సంబంధించి కార్మిక శాఖను ఆశ్రయిస్తే రకరకా ల కారణాలు చూపుతూ చర్చలు వాయిదా వేస్తున్నారని వెంకన్న -తెలి పారు. ఏప్రిల్ ఒకటిన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడంతో పాటు కార్మికుల సమక్షంలోనే సమ్మె తేదీని ప్రకటిస్తామని వెంకన్న స్పష్టం చేశారు. కొందరు ఆర్టిసి కార్మిక నాయకులు కార్మికులను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. సిసిఎస్ బకాయిలు రూ.900 కోట్లు ఉన్నాయని పిఎఫ్ బకాయిలు రూ. 1250 కోట్లు ఉన్నాయని వెంటనే విడుదల చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న డిఏలను విడుదల చేయాలని వెంకన్న కోరారు. వేతన సవరణపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. యజమాన్య వైఖరి సరిగ్గా లేదని అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని వెంకన్న తెలిపారు.




**41వేల మంది భవితవ్యం ప్రశ్నార్థకం: థామస్ రెడ్డి**

ప్రభుత్వ తీరుతో 41 వేల మంది ఆర్టిసి కార్మికుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని జేఏసి కో ఛైర్మన్ థామస్ డ్డి -ఆరోపించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తే స్పందించే నాథుడే లేడని ఆయన తెలిపారు. మీడియా సమావేశంలో థామస్ రెడ్డి మాట్లాడుతూ కాలుష్య నివారణ బస్సులకు తాము వ్యతిరేకం కాదని ఆ బస్సుల కొనుగోలుకు 50 శాతం సబ్సిడీ ప్రైవేటు సంస్థకు ఇవ్వడం నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించడాన్ని -వ్యతిరేకిస్తు న్నామన్నారు. కార్పొరేట్ సంస్థలకు కోటి రూపాయల సబ్సిడీ ఇవ్వాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. గతంలో ఆర్టిసిలోకి కొత్త సర్వీసులు వచ్చినప్పుడు ఆర్టిసి సిబ్బందికి శిక్షణనిచ్చి నడిపించే వారని కానీ ఇప్పుడు ప్రైవేటు సంస్థలకు ఏకంగా డిపోలనే దారాదత్తం చేస్తున్నారన్నారు. ఇదే జరిగితే భవిష్యత్తులో ఆర్టిసి -మనుగడే ప్రశ్నార్థకమవుతుందన్నారు. మహాలక్ష్మితో అరిసి ఆదాయం పెరిగిందని ప్రయాణికుల సంఖ్యకు తగిన -రీతిలో సిబ్బంది నియామక -సమయంలో అధికారులు పడుతుందన్నారు. ఇదే కులపై వివిధ కేసులు ఉన్నాయని థామస్ రెడ్డి తెలిపారు. స్మార్టికార్డు క సం చేసిన ప్రయత్నాలు ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఆర్టిసి కార్మికుల సంక్షేమం, సంస్థ పరిరక్షణ ప్రజాసేవే లక్ష్యంగా జరుగుతున్న సమ్మెకు యావత్ కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసి నాయకులు కెఎస్ పాల్ (ఎన్ఎంయు), యాదయ్యా (బికెయు), సుద్దాల సురేష్ (కార్మిక పరిషత్)తో పాటు వివిధ సంఘాల నాయకులు పాటి అప్పారావు, నామ వీరభద్రం, పిల్లి -రమేష్, జిఎస్ రావు, యాదగిరి, జి. నారాయణ, ఎల్ఆర్క రావు, అరుణ, వై. నాగరాజు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని పిఆర్టియు నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం తహశీల్దార్ దోమల జగదీశ్వర్ కు కార్యాలయంలో పిఆర్టియు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసన తెలిపి అనంతరం మాట్లాడుతూ ఉపాధ్యాయులకు దీర్ఘకాలికంగా ఉన్న జిపిఎఫ్, టిఎస్జిఎల్ఐ, ఎస్ఎల్ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయులకు రావాల్సిన డిఏ, పిఆర్సీలు వెంటనే ప్రకటించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు ఉపాధ్యాయుల సంఘం మండల అధ్యక్షులు ధారావత్ రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా భాస్కర్ నాయకులు వరప్రసాద్ తేజావత్ కృష్ణ, వాడే వెంకటేశ్వర్లు, భాస్కర్, విజయ, స్వర్ణకుమారి, వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆశీస్సులు తెలిపిన సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-**

స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి పరీక్షలకు హాజరైయ్యే విద్యార్థులను సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ జి శ్రీనివాస్ పరీక్షలు బాగా రాసి 100%ఉత్తీర్ణత సాధించాలని ఆశీర్వదిం -ారు. అలాగే పరీక్ష సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఒత్తిడికి గురికాకుండా పాటించవలసిన నియమాలను వివరించి విద్యార్థుల్లో మనోధైర్యాన్ని నింపారు. అదేవిధంగా సింగరేణి కాలిరీస్ కంపెనీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆశీస్సులు కూడా అందజేశారు. వారివెంట సంయుక్త కార్యదర్శి సునీల్ కుమార్, ఇతర ఉపాధ్యాయులు కూడా ఉన్నారు.

# నీలాద్రిస్వర ఆలయానికి నూతన ఈవో

## - బాధ్యతలు చేపట్టిన రజనీకుమారి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

నీలాదీశ్వర ఆలయ నూతన ఈవోగా ప్రగడ రజనీకుమారి పదవి బాధ్యతలు చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా నీలాద్రిస్వర ఆలయానికి ఈవోగా సేవలు అందించిన పాకాల వెంకటరమణ అన్నపురెడ్డిపల్లి లోని వెంకటేశ్వర స్వామి ఆలయం, శివాలయం కు బదిలీ అయ్యారు. వారి స్థానంలో పాల్వంచ పెద్దమ్మతల్లి ఆలయ ఈఒ గా పనిచేస్తున్న రజనీకుమారికీ అదనంగా నీలాద్రి ఆలయ పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగిస్తూ దేవాదాయ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రజనీకుమారి శుక్రవారం నీలాద్రి ఆలయం ఈవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈమె గతంలో నీలాద్రి ఆలయానికి ఈవోగా పనిచేశారు.

# మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

**–తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



వైరాసూర్యమేజర్ న్యూస్ః ఖమ్మం జిల్లాలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలు వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా మండలంలో విప్పలమడక, లింగన్న పాలెం గ్రామాల్లో మొక్క జొన్న కలాలు పరిశీలించారు, ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా లో గత పది రోజులుగా ప్రైవేటు వ్యాపారులు మొక్కలు కొనుగోలు ప్రారంభం చేశారు అని క్వింటాళ్ల కు రూ 2600 ధర నేడు 2000 కు పడిపోయి రైతులు నష్టపోతున్నారు అని అన్నారు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అలస్యం కావడం వల్ల రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కూడా లభించడం లేదని అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన మొక్క జొన్న కోనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయాలని లేనిపక్షంలో రైతులను కదిలించి ఉద్యమం చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో విప్పలమడక మాజీ సర్పంచ్లు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య,గరికపాడు సోసైటి డైరెక్టర్ బాణాల కృష్ణమాచారి,గరిడేపల్లి పుల్లారావు, కృష్ణ, సత్యం, రైతులు పాల్గొన్నారు.అదనపు కలెక్టర్ కి వినతి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయాలని తెలంగాణ రైతు సంఘం, అఖిల భారత ఐక్య కిసాన్ సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి కి శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేశారు, వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చారు.

## ఇఫ్తార్ దావత్ లతో సోదరభావం, ఐక్యత పెంపు..



చింతకాని సూర్య మేజర్ న్యూస్:– పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు నిర్వహించుకునే ఇఫ్తార్ దావత్ లు సోదర భావంతో పాటు ఐక్యతను చాటి చెప్తాయనీ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్ అన్నారు..చింతకాని మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే పాషా ఆద్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి 50,000,పాషా సొంత ఖర్చులు తో 100,000 రూపాయలతో వందనం గ్రామంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ దావత్ లో ముఖ్య అతిథులుగా చింతకాని మండల ఉన్నత అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు హాజరై మాట్లాడారు.. 30 రోజుల కఠోర ఉపవాస దీక్షలతో కొనసాగే మాసం రంజాన్ మాసమని దాన ధర్మాలకు నెలవు రంజాన్ మాసమని చింతకాని మండల తాసిల్దార్ కూరపాటి అనంతరాజు అన్నారు. నెలవంక దర్శనంతో ఆరంభమైన ఉపవాస దీక్షలు 30 రోజుల తర్వాత మరల నెలవంక పునః దర్శనంతో రంజాన్ పండుగను జరుపుకునే అతిపెద్ద పండుగ రంజాన్ పండుగ అని వారు వ్యాఖ్యానించారు. కఠోర ఉపవాస దీక్షలతో నిర్వహిస్తున్న ముస్లిం సోదర సోదరీ మణులందరికీ ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో.. చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు, జోన్ ఇన్చార్జిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, మరియు సిపిఎం సిపిఐ మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు..



# ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పని చేసే విధంగా చర్యలు.....

**–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,–రైతులకు ప్రత్యామ్నాయంగా అదనపు ఆదాయ మార్గాలు అన్వేషించాలి**

**–ప్యాక్స్ సభ్యత్వం యాక్టివ్ గా ఉండేలా చర్యలు, –జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**






ఖమ్మం (సూర్య బ్యూరో): ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పని చేయాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు ఆశించిన రీతిలో పని చేయడం లేదని అన్నారు. రైతులకు సరైన సమయంలో తక్కువ వడ్డీతో పెట్టుబడి అందించడం, రైతుల నుంచి డిపాజిట్ సేకరణ జరగాలని అన్నారు. ప్యాక్స్ లో ఉన్న సభ్యులు యాక్టివ్ గా ఉండేలా చూడాలని అన్నారు. ప్యాక్స్ రైతులకు ఉపయోగపడే నూతన కార్యక్రమాలను చేపట్టేలా ప్రణాళిక చేయాలని అన్నారు. జిల్లాలో ఎన్ని ప్యాక్స్ సరిగ్గా పని చేస్తున్నాయో వివరాలు సేకరించి రిపోర్ట్ అందించాలని అన్నారు.ప్యాక్స్ ద్వారా రైతులకు నూతన సాగు పద్ధతులు, ఫిష్ ఫార్మింగ్, ఫిష్ పాండ్స్, ప్రత్యామ్నాయ పంటల సాగు వంటి అంశాల పై అవగాహన కల్పించేందుకు సమావేశాల నిర్వహణ షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. సింగరేణి మండలంలో కోతుల బాధ అధికంగా ఉందని, వీటి పరిష్కారానికి రైతులు ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై స్టడీ చేయాలని అన్నారు.రైతులకు ఇతర ఆదాయ మార్గాలు ఎలా కల్గించాలి అనే అంశంపై కూడా ప్యాక్స్ పని చేయాలని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పని చేయాలని అన్నారు. పశు సంవర్ధక, మత్స్య శాఖ ద్వారా రైతులకు ప్రత్యామ్నాయంగా ఆదాయం లభించేలా పథకాలను రూపొందించాలని అన్నారు. రెగ్యులర్ గా ప్యాక్స్ సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద 3 ప్యాక్స్ ద్వారా వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ కు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రైతుల ఉత్పత్తి మార్కెటింగ్ సౌకర్యం కల్పించే అంశంలో కూడా ప్యాక్స్ పని చేయాలని అన్నారు. ప్యాక్స్ లోని యాక్టివ్ సభ్యులను తీసుకొని ఎఫ్.పి.ఓ. ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ ఎల్. సుజిత్ కుమార్, జిల్లా కో ఏ ఆపరేటివ్ అధికారి జి. గంగాధర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా మత్స్య శాఖ అధికారి జి. శివ ప్రసాద్, జిల్లా పశు సంవర్ధక శాఖ ఏ.డి. డాక్టర్ కే. శ్రీరమణి, డిసిసిబి సిఈఓ ఎన్.వి. ఆదిత్య, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ పై చేతులెత్తేసిన ప్రకటన మోసపూరిత చర్య

**–వ్యవసాయ మంత్రి తుమ్మల రాజినామా చేసి గౌరవం నిలబెట్టుకోవాలి**

**–తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



వైరాసూర్యమేజర్ న్యూస్ః– రైతు రుణమాఫీ పై రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసిన ప్రకటన చేయడం అత్యంత మోసపూరిత చర్య అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.మంగళవారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో జరిగిన రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గత ఆగస్టు, సెప్టెంబర్ నెలలో రెండు లక్షల రూపాయలు పైన బ్యాంకు లో అప్పు ఉన్న రైతులు రెండు లక్షల రూపాయలు పైన ఉన్న డబ్బు ముందు చెల్లించాలని తర్వాత ప్రభుత్వం ఆ రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటనలు చేయడం తో మంత్రి తుమ్మల పైన గౌరవం, నమ్మకం, విశ్వాసం తో ఖమ్మం జిల్లాలో, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు రెండు లక్షల రూపాయలు పైన అప్పు బ్యాంకు లకు జమ చేశారు అని బొంతు రాంబాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు రుణమాఫీ సంపూర్ణంగా చేయకుండా రుణమాఫీ పూర్తి అయింది అని అసెంబ్లీలో ప్రకటించడం మోసపూరిత చర్య అన్నారు.ఎన్నికల సందర్భంగా వరంగల్ రైతు డిక్లరేషన్ లో రైతుకు బ్యాంకు లో ఎంత అప్పు ఉన్న రెండు లక్షల రూపాయలు వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు అని అన్నారు.నేడు రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న రైతులకు రుణమాఫీ చేయడం లేదని ఇది రాష్ట్ర ప్రభుత్వం విధానం గా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అసెంబ్లీలో ప్రకటన చేయడం రైతులు జీర్ణించుకోలేక పోతున్నారు అని అన్నారు, 2023 డిసెంబర్ 7 న 41 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ కోసం అవసరం అని అంచనా వేసి 2024 ఆగస్టు నాటికి 31 వేల కోట్ల రూపాయలు అవసరం అని అంచనా మార్పులు చేసి రెషన్ కార్డు ఆధారంగా కుటుంబ నిర్ధారణ చేసి కుటుంబంలో ఒకరికి రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది అని నేటికీ తెలంగాణ రాష్ట్రం లో 20.616.89 కోట్ల రూపాయలు – 25.35.964 మంది రైతులకు రుణమాఫీ చేశారు అని అన్నారు ఖమ్మం జిల్లా లో 1.31.760 మంది రైతులకు 912.కోట్ల 10.లక్షల 33 వేల రూపాయలు మాత్రమే మాఫీ పూర్తి చేశారు అని మరో 1 లక్ష 25 వేల మంది రైతులకు రుణమాఫీ కాలేదు అని దీని లో రెండు లక్షల రూపాయలు లోపు అప్పు ఉన్న రైతులు లక్ష మంది రైతులు ఉంటారని రాంబాబు అన్నారు, వ్యవసాయ మంత్రి, డిప్యూటీ సీఎం, రెవెన్యూ మంత్రి స్వంత జిల్లాలో రెండు లక్షల రూపాయలు లోపు రుణమాఫీ పూర్తి చేయకుండానే అసెంబ్లీ లో రుణమాఫీ ప్రక్రియ పూర్తి అయింది అని ప్రకటన చేయడం సరికాదని రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ఎలాంటి మినహాయింపు లేకుండా పూర్తి చేయాలి అని రాంబాబు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, గోపవరం సోసైటి డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య,కౌలు రైతుల సంఘం నాయకులు యనమద్ది రామకృష్ణ, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ వార్తలు







**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్లలో, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రజలకు చల్లటి నీరు అందుబాటులో ఉండేలా ప్రధాన కూడళ్ల వద్ద, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో, మార్కెట్ దగ్గర, ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 45 డివిజన్ స్టేషన్ రోడ్ లో బాలాజీ బార్ వాళ్లు రోడ్డు మీద గార్బేజ్ డంపు చేసినందుకు గాను వారికి మున్సిపల్ అధికారులు 2000 జరిమానా విధించడం జరిగినది అంతే అదే డివిజన్లో ఫోటో ఫ్రేమ్ వర్క్ షాప్ వారు పాన్ షాప్ వారు రోడ్డు మీద చెత్త వేసినందుకుగాను వెయ్యి రూపాయలు జరిమానా విధించడం జరిగింది. వైరా రోడ్డులో పాత కలెక్టరేట్ భవనం ముందు చెట్టు, కొమ్మలు విరిగి రోడ్డు ఫుట్‌పాత్‌పై పడడంతో, వాహనాల రాకపోకలకు పాదచారులకు తీవ్ర అసౌకర్యం కలిగింది.సమాచారం అందుకున్న వెంటనే డిఆర్ఎఫ్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని చెట్టు కొమ్మలను తొలగించి రోడ్డు ఫుట్‌పాత్‌ను పరిశుభ్రం చేశారు.

## పొన్నెకల్లు పాఠశాలను తనిఖీ చేసిన అకాడమిక్ మానిటరింగ్ అధికారి!



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీ కేశవపట్నం రవికుమార్ కామేపల్లి మండలం పొన్నెకల్ – మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.సందర్భంలో భాగంగా ఆయన పాఠశాల రికార్డు రిజిస్టర్లు పరిశీలించడమే కాక వివిధ అంశాలలో విద్యార్థులు సామర్థ్యాలను పరీక్షించారు. 9వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు ఇప్పటి నుండే తగిన ప్రణాళికతో సిద్ధపడటం, నూటికి నూరు శాతం మార్కులు సాధించడానికి అనుసరించవలసిన వ్యూహాలపైపలు సూచనలు సలహాలు ఇచ్చారు. పబ్లిక్ పరీక్షలు రాసి వచ్చిన పదవ తరగతి విద్యార్థులు ఇప్పటివరకు జరిగిన పబ్లిక్ పరీక్షలు ఎలా రాశారో వాకబుచేసి, జరగాల్సిన పరీక్షలు కూడా చక్కగా రాయాలని శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు అందించబడుతున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి రుచి చూచి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి విద్యాసంవత్సరం త్వరలో ముగియనున్నందున పాఠశాల స్థాయిలో తప్పనిసరిగా పూర్తి చేయవలసిన కార్యక్రమాల గురించి చర్చించినారు.కార్యక్రమంలో విరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది మరియు కాంప్లెక్స్ వస్తుంది రమేష్ లు పాల్గొన్నారు.

## ఫరీద్ బాబా కు డాక్టరేట్..



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

మండలంలోని అమ్మపాలెం పరిధిలో గల విజయ ఇంజనీరింగ్ కళాశాల లో ఏం బీ ఏ విభాగంలో పనిచేస్తున్న పెంటెల ఫరీద్ మస్తాన్ (ఫరీద్ బాబా) డాక్టరేట్ లభించింది."ఇంపాక్ట్ ఆఫ్ టెక్నాలజీ అన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్ ది సెలెక్టెడ్ బ్యాంక్స్ ఇన్ తెలంగాణ స్టేట్" అనే అంశంపై యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రొఫెసర్ గోపి పర్యవేక్షణలో ఆయన్ సమర్పించిన పరిశోధనాత్మక గ్రంథానికి ద్రవిడియన్ యూనివర్సిటీ కుప్పం వారు డాక్టరేట్ నీ ప్రకటించారు.ఈ మేరకు శుక్రవారం విజయ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పారుపల్లి. ఉషాకిరణ్,వైస్ చైర్మన్ పారుపల్లి.విజయలక్ష్మి,ప్రిన్సిపాల్ ,అధ్యాపకుల బృందం ఫరీద్ మస్తాన్ (బాబా)ను ఈ సందర్భంగా అభినందించారు.

## సింగరేణి గ్రామ పంచాయతీలో వీధి దీపాలు విడి పరికరాలు వితరణ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి టోనీ



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి మార్చి 28) సింగరేణి గ్రామ పంచాయతీలో కొత్తగా ఏర్పాటు చేసిన విధి స్తంభాలకు మేదరి టోనీ (వీర ప్రతాప్) వీధి లైట్లు ఏర్పాటుకై గ్రామ పంచాయతీ వారికి వీధి లైట్లు వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేదరి టోనీ మాట్లాడుతూ..కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలు ఏర్పాటు చేయుటకు తన వంతు సహాయంగా సుమారు పది వేల రూపాయలు10,000 విలువ గల వీధి దీపాలు మరియు విడి పరికరాలను వితరణ చేయడం జరిగింది. గత కొంతకాలంగా గ్రామంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తూ తనకున్న శక్తి కొలది వారి నాన్నగారైన దివంగతులు మేదరి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం తను ఈ సహాయం చేస్తున్నాను అని ఆయన తెలిపారు.అలాగే గ్రామ ప్రజలు ఎటువంటి మౌలిక వసతులు ఇబ్బందికి గురవుతున్న వారికి కుల మతాలకు అతీతంగా తన వంతు ఆర్థిక సహాయం చేయడంలో ముందుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ నిరంజన్ పాల్గొన్నారు.

# కారేపల్లి సొసైటీలో రైతు సేవల విస్తరణ ..

### -రైతుల రుణాల రెన్యూవల్ తో 3శాతం వడ్డీ రాయితీ.. దుగ్గినేని శ్రీనివాసరావు

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి మార్చి 28)కారేపల్లి సొసైటీలో రైతుసేవలను విస్తరించటం జరుగుతుందని సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం సంఘ కార్యాలయంలో మహాజన సభ సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘం మండలంలో 41 గ్రామపంచాయతీల పరిధిలోని 6677 మంది సభ్యులతో విస్తరించి ఉందన్నారు. సంఘంలో 3301 రైతులకు రూ. 19.45 కోట్లు రుణాలు అందించామన్నారు. రైతులు తప్పని సరిగా తమ పంట రుణాలను రెన్యూవల్ చేసుకోవాలని దాని ద్వారా 3 శాతం కేంద్రప్రభుత్వం రాయితీ వస్తుందన్నారు. సకాలంలో రెన్యూవల్ చేయించుకోని వారికి వడ్డీ రాయితీ రాక పోగా 13శాతం వడ్డీతో పాటు చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. సంఘంలో 3792 మందికి రూ.19.46 లక్షల రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపితే కేవలం 1459 మందికి మాత్రమే రూ.5.50 కోట్లు 38 శాతం మందికి మాత్రమే మాఫీ జరిగిందని తెలిపారు. గతేడాది సంఘం పరపతి, పరపతేతర వ్యాపారాల ద్వారా రూ.39.25 లక్షలు లాభం ఆర్జించిదన్నారు. సంఘం పరిపాలన భవనంకు అదనపు గదులు, సంఘం ఆవరణంలో డీసీసీబీ బ్రాంచికి నూతన భవన నిర్మాణంకు మహాజన సభ తీర్మానించింది. ఈకార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, సీనియర్ ఇన్స్పెక్టర్ ఎం.సత్యనారాయణరెడ్డి, డీసీసీబీ సూపర్వైజర్ కొంగర వేణు, కార్యదర్శి బొల్లు హనుమంతరావు, డైరక్టర్లు అద్దగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, ఎల్లంకి పాప, కొత్తూరి రామారావు, దేగల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.కారేపల్లి సొసైటీలో రైతుసేవలను విస్తరించటం జరుగుతుందని సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం సంఘ కార్యాలయంలో మహాజన సభ సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘం



మండలంలో 41 గ్రామపంచాయతీల పరిధిలోని 6677 మంది సభ్యులతో విస్తరించి ఉందన్నారు. సంఘంలో 3301 రైతులకు రూ. 19.45 కోట్లు రుణాలు అందించామన్నారు. రైతులు తప్పని సరిగా తమ పంట రుణాలను రెన్యూవల్ చేసుకోవాలని దాని ద్వారా 3 శాతం కేంద్రప్రభుత్వం రాయితీ వస్తుందన్నారు. సకాలంలో రెన్యూవల్ చేయించుకోని వారికి వడ్డీ రాయితీ రాక పోగా 13శాతం వడ్డీతో పాటు చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. సంఘంలో 3792 మందికి రూ.19.46 లక్షల రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపితే కేవలం 1459 మందికి మాత్రమే రూ.5.50 కోట్లు 38 శాతం మందికి మాత్రమే మాఫీ జరిగిందని తెలిపారు. గతేడాది సంఘం పరపతి, పరపతేతర వ్యాపారాల ద్వారా రూ.39.25 లక్షలు లాభం ఆర్జించిదన్నారు. సంఘం పరిపాలన భవనంకు అదనపు గదులు, సంఘం ఆవరణంలో డీసీసీబీ బ్రాంచికి నూతన భవన నిర్మాణంకు మహాజన సభ తీర్మానించింది.ఈకార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, సీనియర్ ఇన్స్పెక్టర్ ఎం.సత్యనారాయణరెడ్డి,డీసీసీబీ సూపర్వైజర్ కొంగర వేణు,ర్యదర్శి బొల్లు హనుమంతరావు, డైరక్టర్లు అద్దగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్,ఎల్లంకి పాప,కొత్తూరి రామారావు దేగల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోనే ఆదర్శ సొసైటీగా నిలిపేందుకు సహకరించాలి

### – పైనంపల్లి సొసైటీ అధ్యక్షుడు నాగుబండి శ్రీనివాసరావు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

జిల్లాలోనే పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంను ఆదర్శ సొసైటీ గా తీర్చిదిద్దేందుకు రైతులంతా సహకరించాలని సొసైటీ అధ్యక్షుడు నాగుబండి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం సొసైటీ కార్యాలయం లో సంఘం సర్వసభ్య సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతుల అభ్యున్నతి కోసం సంఘం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.రైతులు పండించిన పంట ను విక్రయించుకునేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించనున్నట్లు తెలిపారు.రైతులు కోసం గొర్రెలు, గేదెలతో పాటు ఇతరత్రా వ్యాపారాల కోసం రుణాలు మంజూరు, రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సంఘం అభివృద్ధిలో



దూసుకపోయేందుకు సహకరిస్తున్న రైతులు.. -సిబ్బందికి పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శ్రీను, డైరెక్టర్లు విజయభాస్కర్, వెంకట్రామయ్య బాలాజీ, సామెల్, నాగేశ్వరరావు, భాస్కర్ రెడ్డి,గండు శ్రీను, సీఈవో జగదీష్,సిబ్బంది రాంబాబు, ప్రవీణ్,శైలజ తదితరులు పాల్గొన్నారు.

# కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగాలివ్వాలి

### -సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు డిమాండ్.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



భద్రాచలంలో అక్రమంగా కడుతున్న 6అంతస్థుల భవనం కూలి పోయిన శిధిలాల క్రింద పడి మృతి చెందిన పడిశాల ఉపేందర్, కామేష్ కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఇ ఓ నీ వెంటనే సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కుటుంబ సభ్యులకు నష్టపరిహారం కోటి రూపాయలు ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భక్తి ముసుగులో కోట్ల రూపాయలు దండుకుంటున్న శ్రీపతి శ్రీనివాస్ ను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. శ్రీపతి శ్రీనివాసు గతంలో శిధిలావస్థకు చేరిన బిల్డింగ్ ను నిర్మిస్తున్న క్రమంలో చుట్టుపక్కల ఇండ్ల వాళ్ళు మునిసిపల్ కమిషనర్ కు పట్టించుకోకపోవడం వలన తిరిగి మళ్లీ అక్రమంగా నిర్మాణం చేయటం అతనికి పరిపాటిగా మారిందని ఆయన అన్నారు. ఫలితంగా నేడు ఇద్దరు భవన నిర్మాణ కార్మికుల ప్రాణాల మీదికి వచ్చిందని, ఇది ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. శతకోటి కోసం తొలి పనులకు బోయినటువంటి మృతుల కుటుంబాలు ఈరోజు వీధిన పడ్డాయని వారి యొక్క ఆలనా పాలన చూసే నాధుడు లేదని వారి కుటుంబాలు బతకాలంటే వారికి తక్షణమే కోటి రూపాయల ఎక్స్రేషియా ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని లేని ఎడల ప్రజలు ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని ఆయన తెలియజేశారు. సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గంటా శ్రీను డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి శరత్ మండల కార్యదర్శి తాటిరాజు, ఒగ్గు నాగిరెడ్డి, కోర్స వెంకటేష్, దుంపరాగవులు, రెడ్డి వెంకటేష్, కుంటా కృష్ణ, అలివేలు, చిన్న బద్రం తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ ఇన్సూరెన్స్ రూ.1.23 లక్షల చెక్కు అందజేత



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండలం లోని మంగ్రాజుపల్లి గ్రామానికి చెవుల తిరపతమ్మ ఇటీ వల అనారోగ్యం తో మృతి చెంది ంది. ఆమె ప్రతీ నెలా రూ.699 చొప్పున 33 నెలలు పాటు పోస్టల్ లో ప్రీమియం చెల్లించారు. ఆమె మొత్తం రూ.23 వేల వరకు చెల్లించారు.ఆమె మృతి చెందటంతో పోస్టల్ ఇన్సూరెన్స్ రూ.1.23 లక్షల విలువైన చెక్కు ను శుక్రవారం మృతురాలి భర్త చెవుల శ్రీను కు తపాలా శాఖ ఇన్స్పెక్టర్ పడాల శ్రీనివాస్ చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తపాలా శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పోస్టల్ ఇన్సూరెన్స్ వలన అనేక ప్రయోజనాలు ఉన్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యంఓలు నాగేశ్వరరావు, లక్ష్మణరావు,మంగ్రాజుపల్లి పోస్ట్మాస్టర్ అనూష, తిరుమలాపురం పోస్ట్మాస్టర్ సుచిత గ్రామస్తులు బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం క్రింద షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి......

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల సంబంధిత ఎస్సీ నిరుద్యోగ యువత https://tgobmmsnew. cgg.gov.in వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులు పూరించిన దరఖాస్తు ఫారంను డౌన్లోడ్ చేసుకుని హార్డ్ కాపీని అవసరమైన పత్రాలను జతపరిచి గ్రామీణ ప్రాంతాల వారు మండల ప్రజా పాలన సేవా కేంద్రంలో, పట్టణ ప్రాంతాలలోని అభ్యర్థులు మున్సిపల్ కమీషనర్ /జోనల్ కమీషనర్ కార్యాలయంలో సమర్పించాలని, మరిన్ని వివరాలకు జిల్లా ఎస్.సి. కార్పొరేషన్ కార్యాలయం సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆదివాసీ సంస్కృతిని కాపాడాలి

**- ట్రైబల్ మ్యూజియంను నిబద్ధతగా ఉంచాలి**
**-ఏఈ డబ్ల్యు సిపి రాష్ట్ర అధ్యక్షులు బాలరాజు**

**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-**
భద్రాచలం ఐటిడిఏ ట్రైబల్ మ్యూజియంలో ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు ని భంగం కలిగించే విధంగా లంబాడాలు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసీ ఉద్యోగ సంస్కృతీ సంక్షేమ సంఘం (ఏఈ డబ్ల్యు సిపి) ఆరోపించింది. శుక్రవారం మండలపరిధిలోని కొమరంభీం భవన్ లో జరిగిన సమావేశంలో ఏఈ డబ్ల్యు సిపి రాష్ట్ర అధ్యక్షులు పోడియం బాలరాజు మాట్లాడారు. జిల్లా అధికారులు కలెక్టర్, ఐటిడిఏ పి ఓ లను కూడా పొలిటికల్ గా ఇబ్బంది పెట్టె పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేసారు. కావున ఆదివాసీలు ఏకమైయి లంబాడాలు ప్రయత్నాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్, పిఓ ని కలిసి వినతిపత్రం అందజేసి ఆదివాసీ జాతి బాగుకోసం చేసే ప్రయత్నానికి వెన్ను దండుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ డబ్ల్యు సిపి నాయకులు తెల్లం వెంకటేశ్వరరావు, అగార్ జాతీయ సొసైటీ అధ్యక్షులు జెజె రాంబాబు, బాలరాజు, పి రామనాథం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యాదార్శి కృష్ణయ్య,వి లక్ష్మణ్, శంకర్,జె లింగేశ్వరావు, టి వెంకటేశ్వర్లు. ఎం స్వామి, కే నరసింహారావు, కే రాంబాబు, పూనెం సమ్మయ్య, పాయం నరసింహారావు,కే రమేష్, తడికొటార్లు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో దొడ్డపనేని సీతమ్మ మృతి



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**
మండల పరిధిలోని సింగరాయపాలెం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకురాలు దొడ్డపనేని సీతమ్మ (85)అనారోగ్యంతో బాధపడు తూ గురువారం రాత్రి మరణించారు. సీతమ్మ భర్త రామయ్య పార్టీ నిర్మాణం లో కీలక పాత్ర పోషించారు.1988నుంచి 1995 వరకు సుదీర్ఘంగా ఎడుసంవత్సరాలు సర్పంచ్ గా పనిచేసిన రామయ్య గ్రామ అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేసారు.2002 లో నాటి ప్రభుత్వం కమ్యూనిస్టు లపై ఒత్తిడి తెచ్చిన సందర్భంలో గ్రామంలో సీపీఎం పార్టీ సంక్షోభంలో పడింది.దింతో పార్టీ ని విడేందుకు నాయకులు చేసిన ప్రయత్నాలను ఆమె ప్రత్యక్షంగా అడ్డుకున్నారు .గ్రామంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైన ఎర్రజెండా ని విడటానికి సీతమ్మ ఒప్పుకోలేదు. సీతమ్మ కుటుంబ స్ఫూర్తి తో ఆమె కోడలు జ్యోతి 2018 నుంచి 2024 వరకు సర్పంచ్ గా గ్రామ అభివృద్ధి మరోమారు కుటుంబానికి గ్రామ ప్రజలు అవక్షం కల్పించారు .కుమారుడు దొడ్డపనేని క్రిష్టార్జున్ రావు సీపీఎం వైరా డివిజన్ కమిటీ సభ్యుడు గా భాధ్యతల్లో ఉన్నారు.

**సీతమ్మ కి నివాళులర్పించిన సీపీఎం నాయకులు...**
సీపీఎం సీతమ్మ మరణించిన విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ జిల్లా కార్యధ్శి నున్నా.నాగేశ్వరావు,రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్ మాదినేని రమేష్ బొంతు రాంబాబు వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, కొప్పుల క్రిష్ణయ్య లు సీతమ్మ భౌతికద ేహంపై పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి క్రిష్ణ మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటు ంబరావు డివిజన్ కమిటీ సభ్యులు బోయినపల్లి శ్రీనివాస్ రావు చింతనిప్పు చలపతిరావు దుగ్గి క్రిష్ణ మెరుగు సత్యనారాయణ వడ్లమూడి నాగేశ్వరరావు సుంకర సుధాకర్ మోత్కూరి వెంకటేశ్వరరావు అను మోలు రామారావు బాణాల శ్రీనివాస్ రావు సంక్రాంతి నర్సయ్య వడ్లమూడి మధు మిద్దె రామారావు బేగ్ రోషన్ షేక్ అఫ్జల్ తీగల వెంకటి ఖాసీం బేగ్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సూరంపల్లి రామారావు అనుమోలు క్రిష్ణప్రసాద్ ,క్రిష్టార్జున్ రావు, మట్టా వెంకటేశ్వర్లు ఏలూరి శ్రీనివాస్ రావు బీఆర్ఎస్ నాయకులు అనుమోలు శ్రీనివాస్ రావు పాసంగులపాటి శ్రీనివాస్ రావు న్యూడెమోక్రసీ వైరా డివిజన్ కార్యదర్శి షేక్ ఖాసీం ఐద్వా నాయకులు మెరుగు రమణ మాజీ ఎంపీటీ లు వడ్లమూడి ఉమారాణి బొంతు సమ తాళ్లపల్లి విజయ కట్టా విజయ దండా వెంకటనర్సమ్మ సీతమ్మ కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## రైతుల ఆక్రోశం కదిలివచ్చిన కాషాయ దండు

- **ధరణి తలుపు మూసిన కాంగ్రెస్ పోరుబాట పట్టిన బీజేపీ**
- **ధర్నా చౌక్‌లో కిక్కిరిసిన బీజేపీ దీక్ష**
- **ఉమ్మడి జిల్లాల నుంచి 2000 మందికి పైగా రైతుల హాజరు**
- **నాలుగు గంటల పాటు కొనసాగిన సత్యాగ్రహ దీక్ష**
- **'ఆరు గ్యారంటీలు' అమలు చేయకుంటే మంత్రుల ఇళ్ల ముట్టడే లక్ష్యం**
- **రైతుల్ని మోసం చేసిన కాంగ్రెస్.. మన్నించేది లేదు**
- **బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి**



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**
తెలంగాణ రైతాంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, ప్రభుత్వం నిష్క్రియంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కేంద్రంలో "రైతు సత్యాగ్రహ దీక్ష" నిర్వహించింది. ఖమ్మం ధర్నా చౌక్‌లో వేలాదిగా రైతులు, బీజేపీ కార్యకర్తలు కిక్కిరిసిపోయి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, ఎన్నికల హామీలు అమలు చేయకపోతే మంత్రుల ఇళ్లను ముట్టడించేందుకు సిద్ధంగా ఉన్నామని బీజేపీ నేతలు హెచ్చరించారు.ఈ రైతు సత్యాగ్రహ దీక్ష ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభం కాగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.రైతుల సమస్యలను లెక్కచేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని భాజపా నేతలు హెచ్చరించారు .రుణమాఫీ, పెట్టుబడి సాయం, ధాన్యం కొనుగోలు వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఎన్నికల ముందు లక్షల కోట్ల రుణమాఫీ హామీ ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక ఒక్క రూపాయి కూడా మాఫీ చేయలేదని విమర్శించారు. రైతులు అప్పుల ఊబిలో మునిగిపోతూ, బ్యాంకుల వద్ద తలపట్టుకుంటున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**- "దేవుళ్ళ ముందే హామీలు ఇచ్చి, ఇప్పుడు వెనక్కు తగ్గితే చూస్తూ ఊరుకోం!"**

తెలంగాణలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నా, ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని భాజపా నేతలు మండిపడ్డారు. ముఖ్యంగా ధరణి పోర్టల్ సమస్యలతో రైతులు భూముల నష్టపోతుండగా, ప్రభుత్వం స్పందించడంలో విఫలమైందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలు సమయానికి ప్రారంభించకపోవడం, మద్దతు ధర లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు."రైతులను మోసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటు. అన్ని దేవాలయాలు సాక్షిగా, ప్రజల ముందు హామీలు ఇచ్చి, ఇప్పుడు వాటిని అమలు చేయకుండా చేతులెత్తేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ తప్పుడు పాలన కొనసాగిస్తే భవిష్యత్తులో రైతులే వారికి తగిన గుణపాఠం చెబుతారు," అని భాజపా నేతలు తీవ్రస్థాయిలో విమర్శించారు.రైతుల హక్కుల కోసం భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని భాజపా నేతలు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే, మంత్రుల ఇళ్లను ముట్టడించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్‌ను 2029 ఎన్నికల్లో గుణపాఠం చెబుతామని బీజేపీ ప్రకటించింది.ఈ నిరసనలో భాజపా నేతలు ప్రభుత్వాన్ని నిలదీశారు. ధరణి సమస్యలను పరిష్కరించాలని రుణమాఫీ వెంటనే అమలు చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని ,పంటలకు గిట్టుబాటు ధరను నిర్ధారించి వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.30,000 పరిహారం ఇవ్వాలని,పంటల బీమా పథకాన్ని పూర్తిగా అమలు చేయాలి అని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే భాజపా మరింత ఉధృతమైన ఉద్యమాన్ని చేపడుతుందని నేతలు హెచ్చరించారు. తెలంగాణలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉన్న ఈ తరుణంలో, ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి రైతులను మరింత కష్టాల్లోకి నెడుతోందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై భాజపా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమవుతోందన్నారు. ఖమ్మం ధర్నా చౌక్‌లో జరిగిన "రైతు సత్యాగ్రహం" దీక్షతో ప్రారంభమైన ఈ ఉద్యమం, త్వరలో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉద్ధృతం కానున్నట్లు భాజపా నేతలు ప్రకటించారు.రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు భాజపా పూర్తిస్థాయిలో సిద్ధమైందని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, రైతుల సమస్యలు పరిష్కరించకుంటే భాజపా నేతలు మరింత ఆందోళనలు చేపడతామని, చివరికి మంత్రుల ఇళ్లను ముట్టడించేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నున్నా రవికుమార్ , శ్యామ్ రాథోడ్ , చావా కిరణ్, చిలుకూరి రమేష్, ఏనుగుల వెంకటరెడ్డి, సీతారాం నాయక్, చిందల శ్రీనివాసరావు, జంపన్న సీతారామరాజు, ఓలా రాజు, బిక్షపతి, బాలు నాయక్ , శ్రీనివాస్ రెడ్డి, పసుమర్తి సతీష్, భూక్య వెంకన్న, ఎల్లారావు గౌడ్, నరికుల వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ రెడ్డి, గుత్తా వెంకటేశ్వర్లు, కన్నె టి కోటయ్య, మోటూరి నాగేశ్వరరావు, పెరుమాళ్ళపల్లి విజయరాజు, మందడపు సుబ్బారావు, నల్లగట్ల ప్రవీణ్ కుమార్,వీరెల్లి లక్ష్మయ్య, కూచిపూడి వెంకటేశ్వర్లు, సుదర్శన్ మిత్రా, పరిగళ మధుసూదన్ రావు, నల్లమోతు నాని , టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలం లోని వివిధ గ్రామాలలో శుక్రవారం పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి పర్యటించారు. తిరుమలాపురం,పైనంపల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించారు.మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు ను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆయన వెంట డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య,నాయకులు మరికంటి రేణుబాబు, కమదన ప్రవీణ్, కుక్కల సామేల్,తెల్లగొర్ల లింగస్వామి,సిద్ధయ్య, మాదాసు ఆదాం, పిడమర్తి అఖిల్. ఎర్రా కోటేశ్వరరావు, లింగం యలమంద తదితరులు పాల్గొన్నారు.

## కాలువలో గల్లంతైన విద్యార్థి మృతి

### ౹సాయి మృతి పట్ల అనుమానం



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

ఎన్ ఎస్ పి కాలువలో ఈత కోసం వెళ్లిన సాయి గల్లంతైన మృతి చెందిన సంఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్సై సూరాజ్,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తనికెళ్ళ గ్రామంలోని వడ్డెర కాలని చెందిన బత్తుల.సాయి (15) కొంతమంది స్నేహితులతో కలిసి గ్రామ సమీపంలో వున్న ఎన్ ఎస్ పి కాలవ లో ఈత కొట్టేందుకు కాలువలోకి దిగినారు.కాలువ నీళ్ళ ప్రవాహం పెరగటంతో సాయి గల్లంతనట్లు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.సాయి మృతి పట్ల అనుమానంగా వుందని తండ్రి రాములు పోలీస్ లకు పిర్యాదు చేయటంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## బాల్యవివాహాలు నేరం!

### -మండల ప్రత్యేక అధికారి మధుసూదన్ రావు




కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

18 సంవత్సరాల నిండని బాలికలకు వివాహం చేయడం చట్ట రిత్యా నేరం అని కామేపల్లి మండల ప్రత్యేక అధికారి మధుసూదన్ అన్నారు కామేపల్లి మండల పరిషత్ కార్యక్రమంలో జరిగిన మండల చైల్డ్ ప్రొటెక్షన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత పెళ్లి చేయాలని అలా కాకుండా ఎవరైనా చిన్న వయసులో పెళ్లి పెళ్లి చేసే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. గ్రామ స్థాయిలో సమాచారం ఇచ్చినారు వివరాలు గోప్యంగాగా ఉంచబడతాయని సిడిపిఓఎన్ దయామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి రవీందర్. తాసిల్దార్ సుధాకర్. సబ్ ఇన్స్పెక్టర్ బి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## దెందుకూరు సహకార సంఘం అభివృద్దే లక్ష్యం

### – సహకార సంఘం మహాజన సభలో దెందుకూరు సొసైటీ అధ్యక్షులు కోట వెంకటకృష్ణ




మధిర, సూర్య మేజర్ న్యూస్:

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దెందుకూరు సొసైటీ అధ్యక్షులు కోట వెంకట కృష్ణ అన్నారు.శుక్రవారం మండల పరిధి దెందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మహాజన సభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న కోట వెంకటకృష్ణ మాట్లాడుతూ,ప్రభుత్వ సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.రైతులకు సకాలంలో రుణాలు అందించడంతోపాటు సబ్సిడీ ఎరువులు,విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ కింద రూ.3,50,000/- రుణమాఫీ అయిందని తెలిపారు.సంఘం ఖాతాదారులు సంఘంలో తీసుకున్న రుణాలు క్రమం తప్పకుండా చెల్లించి సంఘం ఆర్థిక ఎదుగుదలకు తమ తోడ్పాటు అందించాలని కోరారు.సంఘం అభివృద్ధి లక్ష్యంగా సంఘం పాలకవర్గంతో పాటు సిబ్బంది పని చేస్తున్నారని అందుకు సంఘం లాభాల బాటలో ఉందని అన్నారు.సమావేశంలో ఖాతాదారులు అడిగిన పలు ప్రశ్నలకు అధ్యక్షులు వెంకటకృష్ణ సమాధానాలు చెప్పారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ సబ్ రిజిస్టర్ ఏడుకొండలు,సంఘం సెక్రెటరీ నెలకుదుటి వెంకటేశ్వరరావు,ఏ ఎస్ ఎస్ ఇ సెక్రెటరీ అయితం శ్రీనివాసరావు,సంఘం డైరెక్టర్లు,సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## గిరిజన యువతి కి న్యాయం చేయాలని కలెక్టరేట్ ఎదుట మహిళల నిరసన



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

ప్రేమ పెళ్లి పేరుతో మాయమాటలు చెబుతూ శారీరికంగా వాడుకొని , వివాహానికి తిరస్కరించి , మోసానికి పాల్పడిన వ్యక్తి తో పాటు అతని తల్లిదండ్రులు , సోదరీ ఆమె భర్తను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వీరమాత సావిత్రిబాయి పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో మహిళలు నిరసన ప్రకటించారు. అనంతరం కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ( రెవెన్యూ ) కు బాధితురాలి ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి , జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ ,కార్యదర్శి స్పందన మాట్లాడుతూ సత్తుపల్లి లో మైనా గిరిజన బాలికను యువకుడు ప్రలోభాపర్చి , శారీరకంగా లొంగ తీసుకున్న విషయం ను ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అతని తల్లి తండ్రుల దృష్టికి తీసుకెళ్లగా వారు ఎంగేజ్మెంట్ చేశారని , ఆ తర్వాత రకరకాల కారణాలు చెబుతూ కాలయాపన చేసి , చివరికి వివాహానికి నిరాకరించారని తెలిపారు. నిందితులు పోలీసులు కుమ్మక్కై, కేసు తీవ్రతను తగ్గించే విధంగా ఎఫ్.ఐ.ర్ ను రూపొందించారని ఆరోపించారు. దీని వెనుక పెద్దల హస్తముందని అందరూ భావిస్తున్నారని ఆరోపించారు. అనేక కేసులు రాజకీయ నాయకుల జోక్యం ,పోలీసుల కుమ్మక్కు కారణంగా నీరు కారీ పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యధిక ఎస్సీ ఎస్టీ కేసులలో న్యాయం జరగటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి, బాధితులకు న్యాయం కలిగించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇటీవల పువ్వాడ ఉదయ నగర్ లో సంగ పంగా అలియాస్ పందుల లక్ష్మి ను అక్కడ మాజీ సర్పంచ్ సోదరుడు నరసింహారావు చేసిన మోసంపై కూడా ఫిర్యాదు చేశామని , ఆ కేసు లో కూడా ఇప్పటివరకు బాధితురాలు లక్ష్మికి న్యాయం జరగలేదని విమర్శించారు. ఖమ్మంలోని మహిళా కళాశాల లో ఒక ఉద్యోగిని పట్ల అక్కడ ఉద్యోగి చేసిన దారుణంపై సైతం ఎలాంటి చర్యలు లేవని తెలిపారు. వీటన్నిటిపై తమ సంఘం ఆధ్వర్యంలో దశాల వారి ఆందోళన కార్యక్రమాలను తలపెడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సమితి నాయకులు అధికార ప్రతినిధి త్రివేణి , జిల్లా గౌరవ సలహాదారులు లక్ష్మి , ప్రమీల, ఝాన్సీ, లలిత ,శ్రీదేవి, సంధ్య, సుభద్ర, లక్ష్మీబాయి, నాగేంద్ర ,విజయలక్ష్మి, రమణి, జ్యోతి, సుజాత, శ్వేత, సృజన, కవిత పాల్గొన్నారు.

## సైదులు నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన టీపీటీఎఫ్ బాధ్యులు..



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...

టీపీటీఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి టీ. వెంగళ్ రావు తండ్రి సైదులు నాయక్ దశదినకర్మ సందర్భం గా వారి స్వగ్రామం తుమ్మలతండాకు టీపీటీఎఫ్ బాధ్యులు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాడ సంతాపం తెలిపి సానుభూతిని తెలియజేశారు. టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ వెంగళరావు ఎక్కడో మారుమూల గిరిజన తండాలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈరోజు ఇంత ఉన్నత పదవీలోకి రావటం గొప్ప విషయం అని అన్నారు. అలాగే ప్రస్తుత ప్రభుత్వం విద్యాకమిషన్ ద్వారా గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి పేదవారికి విద్యను దూరం చేయాలని ప్రయత్నం చేయడము చాలా దుర్మార్గమైన చర్య అని వెంటనే ప్రభుత్వం తన ఆలోచనలను విరమించి ప్రతి గిరిజన తండలో,ప్రతి గూడెంలో ప్రతి ఊరిలో ప్రభుత్వ పాఠశాలలను కొనసాగిచాలని వాటికీ కావలసిన మౌలిక వనరులు సమకూర్చి ప్రతి పేద పిల్లలవాడికి నాణ్యమైన విద్యను వారి స్వగ్రామాలలోనే అందించేలా ప్రభుత్వం ముందుకు పోవాలని లేనియెడల టీపీటీఎఫ్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. రాష్ట్రకార్యదర్శి ఎస్.విజయ్ మాట్లాడుతు ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనె విదుదల చేయాలని, రిటైర్మెంట్ అయినా ఉద్యోగాల ఆర్థిక పరమయిన బిల్లులు వెంటనే విడిదల చేయాలి అని డిమాండ్ చెయ్యడం జరిగింది.ఈకార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర మాజి ప్రధాన కార్యదర్శి పి నాగిరెడ్డి,జిల్లా అద్యక్షులు ఎ వి నాగేశ్వరరావు , రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా కమిటీబాధ్యులు, వివిధ మండలశాఖ బాధ్యులు పాల్గొనడం జరిగింది. ఈకార్యక్రమాన్ని టీపీటీఎఫ్ కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి జె.భద్రు, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో వేడుకగా 'అమ్మకు వందనం'





### – కుటుంబ వ్యవస్థకు పునాది అయిన అమ్మను ప్రతి ఒక్కరూ గౌరవించాలి : ఏ.జి.ఎం రాంకీ

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

స్థానిక జమ్మిబండ నారాయణ పాఠశాలలో 'అమ్మకు వందనం' కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేఖ అధ్యక్షతన అత్యంత వేడుకగా హైస్కూల్ విద్యార్థులకు నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లిని గౌరవంగా వేదిక వద్దకు తీసుకువచ్చి ఆమె కాళ్లు కడిగించడం అంటే బిడ్డలకు తల్లిని గౌరవించే సంస్కృతిని బోధించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు .

ఈ సందర్భంగా 'అమ్మకు వందనం' అనే స్లోగన్ ద్వారా విద్యార్థిని , విద్యార్థులు తమ మాతృమూర్తులకు పాదపూజ చేసి , శాలువా , పూలతో ఘనంగా సత్కరించి ఆశ్చర్యకరమైన బహుమతులు అందచేసి వారిపై తమ ప్రేమను చాటుకున్నారు . విద్యార్థులు తమ తల్లితండ్రుల గొప్పతనాన్ని వివరిస్తూ వారి ప్రేమపూర్వక ఆశీర్వచనాలు తీసుకోవడం అందరి హృదయాలను అమితంగా కదిలించింది . తల్లితండ్రులు మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థలో తల్లితండ్రుల ప్రాముఖ్యతను తెలిపే ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం ఈ వేదికపై తమ పిల్లల ప్రేమపూర్వక పలుకులు వింటుంటే తమకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని , కన్నీళ్లు తుడుచుకుంటూ అనాదభాష్పలు వస్తున్నాయని హర్షం వ్యక్తం చేస్తూ నేటితరానికి ముఖ్యంగా తమ పిల్లలకు మానవతా విలువలు వృద్ధి చేసే ఈ 'అమ్మకు వందనం కార్యక్రమం అద్భుతమని , నారాయణ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కారక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నారాయణ పాఠశాలల ఏ.జీ.ఎం యోగ రాంకీ పాల్గొని మాట్లాడారు . అమ్మను గౌరవించడాం వలన మన కుటుంబ వ్యవస్థ శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు అని ప్రస్తుత సమాజంలో కనుమరుగయిపోతున్న సంస్కృతి , సాంప్రదాయాలను కాపాడుతూ , విలువలతో కూడిన విద్యను , నైతిక ప్రవర్తను విద్యార్థులకు అందించడంలో తమ నారాయణ విద్యాసంస్థ అధిక ప్రాధాన్యత ఇస్తుందని , అమ్మ ప్రేమ అనంతం , అమ్మ మాట అమృతం , అమ్మ కరుణ అపారం , అమ్మ అనే మాటే అనిర్వచనీయం అని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్.ఐ క్రాంతి , ఈ టెక్నో కోఆర్డినేటర్ ప్రవీణ్ , ఈ–చాంప్స్ కోఆర్డినేటర్ వినోద , ఈ కిడ్స్ కోఆర్డినేటర్ నీలిమ , ఏ ఓ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు .

## మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

### –2500 రూ.లు మద్దతు ధర ప్రకటించి, మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి.



**ఖమ్మం, మార్చి 28 (శుక్రవారం):–** రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవటం వలన దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని, వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మద్దతు ధరలు 2225 రూ.లు క్వింటాల్కు ప్రభుత్వం నిర్ణయించగా, 2000 రూ.లకే దళారులు కొంటున్నారని, మద్దతు ధరలకు ప్రభుత్వం కొనుగోళ్ళు ప్రారంభించాలన్నారు. ఖమ్మం జిల్లాలో సుమారు లక్షా యాభైవేల ఎకరాలలో పంట వేశారని, సుమారు 50 కేంద్రాలు ప్రారంభించి కొనుగోలు చేయాలన్నారు. మద్దతు ధరలు శాస్త్రీయంగా లేవన్నారు. దిగుబడి ఖర్చులు పెరిగిపోయినా దానికి తగిన విధంగా మద్దతు ధరలు పెంచడంలో కేంద్రం విఫలమైందన్నారు. ఎం.ఎస్.పి. బోర్డులో రైతు ప్రతినిధులు లేకపోవటమే కారణమన్నారు. ఇప్పటికైనా మద్దతు ధరలు సవరించి కనీసం 2500 రూ.లు ప్రకటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న పంటకు గతంలో హామీ యిచ్చినట్లు బోనస్ ప్రకటించాలన్నారు.

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

శుక్రవారం ఎధులాపురం మున్సిపాలిటీ, వరంగల్ క్రాస్ రోడ్ మసీదు నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొన్న మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు.హరినాథ్ బాబు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం లో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష ను నెల రోజుల పాటు నిర్వహిస్తారన్నారు.అలాగే వారికి ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారి తో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కందుకూరు.వెంకట నారాయణ,పాలేరు నియోజ వర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పీ.చారి,కళ్లెం.శేష్ రెడ్డి,సురేష్ రెడ్డి,స ంగయ్య, ముస్లిం మైనారిటీ సభ్యులు మౌలి సాబ్ ఆరిఫ్ ఖాన్,మన్సూర్ అలీ,హుస్సేన్,అబ్బుడు,ఖాదర్,ఇమామ్,ఖాజా మియా పాల్గొన్నారు .

## ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా జంగిపెల్లి మహేశ్వరరావు నియామకం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ మామిడి సుదర్శన్ , రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య ల ఆదేశాల మేరకు రాష్ట్ర వైస్ చైర్మన్ నత్తి కొర్నేల్ ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా జంగిపెల్లి మహేశ్వరరావు నియమించడం జరిగింది .ఈ సందర్భంగా జంగిపెల్లి మహేశ్వరరావు మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అమలుకై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం మన తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి వారి మంత్రివర్గం ,సమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమీషన్ ఏర్పాటు చేసి వెంటనే సర్వే చేయించి అసెంబ్లీ ద్వారా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం జరిగిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణను అమలుపరచే విధంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు . భారతదేశంలోని 33 రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాలలో , కేంద్రంలో అధికారంలో ఉన్న బి.జె.పి. ప్రభుత్వం కమీషన్ వేసి ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. తన నియామకానికి సహకరించి టి.సి.సి.సి. కార్యదర్శి దళితర్న దబ్బెట రమేష్ , మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సందుల సారన్న , జంగిపెల్లి రవి , భద్రునాయక్ , దేగల్ల నాగేశ్వర్ రావు , ఆరెంపుల లక్ష్మన్ , చల్లా శ్రీకాంత్ , దేవళ్ల శ్రీను , మక్కాల నారాయణ , రాయబారపు విక్రం , ఆకుల రాజులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## భీమానగదు అందించిన సొసైటీ చైర్మన్ -అక్కిరెడ్డి



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:–**

మండల పరిధిలోని పెద్ద గోపవరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లో సభ్యులైన బనిగండ్లపాడు గ్రామానికి చెందిన మర్రి భూమయ్య, శీలం వెంకటేశ్వర రెడ్డి ఇటీవల అనారోగ్యంతో ఇద్దరు సభ్యులు మృతి చెందారు. వీరికి పెద్ద గోపవరం సొసైటీ నందు సభ్యత్వం ఉండటంతో ప్రభుత్వం ద్వారా మంజూరైన ఒక్కొక్కరికి 50000 వేల రూపాయల భీమా చెక్కుల ను వారి కుటుంబ సభ్యులకు మర్రి. యశోదకు, శీలం పద్మావతికి పెద్ద గోపవరం సొసైటీ చైర్మన్ శీలం అక్కిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంకు మేనేజర్ దివ్య, డైరెక్టర్ వేమిరెడ్డి వెంకట రెడ్డి,సూపర్వైజర్ సుధాకర్,సిఈఓ వీరారెడ్డి, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి భౌతిక్కాయనికి నివాళులర్పించిన.. శ్రీనివాసరెడ్డి..



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలోని నాయకన్ గూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్, ముదిరెడ్డి గోపాల్ రెడ్డి అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చనిపోయిన గోపాల్ రెడ్డి పార్థిక దేహానికి నివాళులర్పించారు. వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని వారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సంతాప సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మట్టే గురవయ్య, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, స్థానిక మాజీ ఎంపీటీసీ లింగారెడ్డి, మారోజు భీష్మాచారి, గొల్లపూడి వీరన్న, దామోదర్, సుధీర్ రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటన



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

నేడు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య ఉదయం 10 గంటలకు స్థానిక ఈజీఎస్ కార్యాలయం వద్ద మహిళ క్యాంటీను ప్రారంభిస్తారు అనంతరం రైతు వేదిక నందు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తారు. కావున అన్ని పక్షాల నాయకులు అధికారులు అందరూ పాల్గొని కార్యక్రమం చేయవలసిందిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి పేర్కొన్నారు

## కామేపల్లి సొసైటీ ఆధ్వర్యంలో 4 రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు

### –మహా జన సభలో తీర్మానం



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కామేపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో నాలుగు రబీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని శుక్రవారం సొసైటీ ఆవరణలో జరిగిన మహాజన సభ లో తీర్మానించారు. కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్ అధ్యక్షతన జరిగిన జన సభలో పలు అంశాలను చర్చించారు 10 అక్టోబర్ 2024 నుండి ఇప్పుడు వరకు సొసైటీలో ఎరువులు, విత్తనాలు ఇతర ఆదాయ, ఖర్చు వివరాలను సొసైటీ సీఈవో నాగయ్య సభలో చదివి వినిపించారు. దీనికి సభ ఆమోదం తెలిపింది. ఇటీవల కాలంలో సొసైటీలో సభ్యత్వం ఉండి చనిపోయిన వారి వారసులకు సభ్యత్వం ఇవ్వాలని నిర్ణయించారు. రైతులకు ఏ అవసరం ఉన్న సొసైటీ లో సంప్రదించాలని కోరారు. కొత్త రైతులకు సభ్యత్వం ఇచ్చి వారికి కూడా రుణాలు మంజూరు చేస్తామని సొసైటీ చైర్మన్ వీరభద్రం సభలో ప్రకటించారు. ఈ సభలో ఎస్ డి ఎల్ సి ఓ శ్రీనివాసరావు, సొసైటీడైరెక్టర్లు దేవండ్ల యాదగిరి, లక్ష్మి, వెంకట నరసమ్మ, వీరయ్య, పెంట్యా, జైత్రారాం సొసైటీ సిబ్బంది జి సత్యనారాయణ, ఎం సత్యనారాయణ, వై శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# రాజమల్లును సన్మానించిన తెలంగాణా రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అనంతుల లక్ష్మీనారాయణ అధ్యర్యంలో నూతనంగా స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గా పదవి బాధ్యతలు చేపట్టిన మెండు రాజమల్లు ను శుక్రవారం సన్మానించారు. గతంలో బీద కుటుంబం నుండి వచ్చిన మెండు రాజమల్లు న్యాయవాది గుమస్తాగా ప్రముఖ సీనియర్ న్యాయవాది సానికొమ్ము కాసిరెడ్డి వద్ద చేరారు. తదుపరి న్యాయవాదిగా నోటరీగా టి ఎస్ ఆర్ టి సి జిల్లా స్టాండింగ్ కౌన్సిల్ గా జిల్లా కోర్టులలో పనిచేశారు. మెండు రాజమల్లు సంఘ సభ్యులు కలిసి పాశికంటి లిఖిత రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ ఓవరాల్ ఛాంపియన్ షిప్, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధించార ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కొండ సర్వేశ్వరరావు, అనంతుల లక్ష్మీనారాయణ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి దూలం నటరాజ్, కోశాధికారి పుట్ట లింగమూర్తి, పాశికంటి లిఖిత, సబ్ ఇంజినీర్ టి ఎస్ ట్రాన్స్కో తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో ఆరోగ్య సభలు విజయవంతం



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) –** ప్రకృతి ఆశ్రమ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్వహించిన ఆరోగ్య మహాసభలు అందరి సహకారంతో విజయవంతం అయ్యాయని నిర్వాహకులు పేర్కొన్నారు. గురువారం రాత్రి బస్టాండ్ సమీపంలో ఆశ్రమ సర్వసభ్య సమావేశం జరిగింది. సభలనువిజయవంతం చేసినందుకు ప్రకృతి ప్రేమికులకు, పర్యావరణ పరిరక్షకులకు, ఆరోగ్యాభిలాషులకు అభినందనలు తెలియజేశారు. ప్రత్యేకించి మీడియా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రకృతి ఆరోగ్యం పైన పర్యావరణ పరిరక్షణ పైన కలెక్టర్ జితేష్ వి పాటిల్ అందించిన స్ఫూర్తితో మరింత ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. మహాసభల విజయవంతానికి ఆర్థికంగా, హార్దికంగా సహాయ సహకారాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా అందించిన వారందరికీ పేరు పేరునా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమం ముఖ్య సలహాదారు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్సంగం వెంకటపుల్లయ్య ను ఘనంగా సత్కరించి సన్మానించారు. సింగరేణి రిటైర్డ్ జిఎం శనగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, మొక్కల వెంకటయ్య, డాక్టర్ బి కృష్ణయ్య, సింగరేణి ఏజీఎం గోనే శ్రీకాంత్, మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్, కో–ఆర్డినేటర్ సుగుణా రావు, బంగారు శంకర్, దయానంద సాగర్, రాజేంద్రప్రసాద్, తుంపూడి శివ రగణబాబులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సంస్కృతీని కాపాడాలి

**ట్రైబల్ మ్యూజియం ను నిబద్ధతగా ఉంచాలి**

**ఏఈ డబ్ల్యు సిఏ రాష్ట్ర అధ్యక్షులు బాలరాజు**



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** భద్రాచలం ఐటిడిఏ ట్రైబల్ మ్యూజియంలో ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు ని భంగం కలిగించే విధంగా లంబాడాలు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసీ ఉద్యోగ సంస్కృతీ సంక్షేమ సంఘం (ఏఈ డబ్ల్యు సిఏ) ఆరోపించింది. శుక్రవారం మండలపరిధిలోని కొమరంభీం భవన్ లో జరిగిన సమావేశంలో ఏఈ డబ్ల్యు సిఏ రాష్ట్ర అధ్యక్షులు పోడియం బాలరాజు మాట్లాడారు. జిల్లా అధికారులు కలెక్టర్, ఐటిడిఏ పి ఓ లను కూడా పొలిటికల్ గా ఇబ్బంది పెట్టె పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేసారు. కావున ఆదివాసీలు ఏకమైయి లంబాడాలు ప్రయత్నాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్, పిఓ ని కలిసి వినతిపత్రం అందజేసి ఆదివాసీ జాతి బాగుకోసం చేసే ప్రయత్నానికి వెన్ను దండుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ డబ్ల్యు సిఏ నాయకులు తెల్లం వెంకటేశ్వరావు, అగార్ జాతీయ సొసైటీ అధ్యక్షులు జెజె రాంబాబు, బాలరాజు, పి రామనాధం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యాదార్శి కృష్ణయ్య,వి లక్ష్మణ్, శంకర్,జె లింగేశ్వరావు, టి వెంకటేశ్వర్లు. ఎం స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఆయా బదిలీపై రాజకున్న స్థానికత వివాదం





**సీడీపీఓ ను నిలదీసిన స్థానిక గిరిజన నిరుద్యోగ మహిళలు**

**ఉద్యోగం ఇచ్చేందుకు రూ లక్ష చేతులు మారాయని తెలిపిన అంగన్వాడీ భర్త**

**చిరునామాలో మార్పులు చేసారని వెల్లడి**

**ఉద్యోగం పొందినప్పుడు అక్కడి చిరునామా బదిలీకి ఇక్కడ చిరునామా**

**గత సీడీపీఓ,ఓ ఉపాధ్యాయుడి సహకారంతో ఆయా ఉద్యోగం**

**ఆయా పోస్ట్ ఖాళీని స్థానిక మహిళకు ఇవ్వాలని డిమాండ్**

**బదిలీ వివాదంపై సమగ్ర విచారణ జరుపుతామన్న:సిడిపిఓ సలోమి**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలో అంగన్వాడి ఆయా ఉద్యోగ బదిలీ వివాదానికి దారి తీసింది. అధికారులు నిర్వహించిన అంగన్వాడీ ఆయా బదిలీపై స్థానిక మహిళల ఆందోళన చేసి అంగన్వాడి స్కూలుకు తాళం వేసే వరకు వెళ్ళింది. దింతో జూలూరుపాడు కోయ కాలనీ సెక్టార్ లో నిర్వహించే సమావేశం రోడ్డు పక్కన చెట్ల కింద నిర్వహించారు. అంగన్వాడి సెంటర్ గేటుకు తాళం వేసిన స్థానిక నిరుద్యోగ గిరిజన మహిళలు గేటు ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగారు. ఆందోళన నిర్వహిస్తున్న మహిళలు మాట్లాడుతూ 2018 లో మండలంలోని వెంగన్నపాలెం గ్రామ అంగన్వాడీ సెంటర్ 2 లో ఆయా పోస్టు ఖాళీగా ఉండడంతో భర్తీకి అధికారులు దరఖాస్తులను ఆహ్వానించారని, జూలూరుపాడు గ్రామ పంచాయతీ కోయ కాలనీకి చెందిన కురం వరలక్ష్మి అనే మహిళ తన ఓటరు గుర్తింపు కార్డు,ఆధార్ కార్డు వెంగన్నపాలెం గ్రామ చిరునామాకి అక్కడే ఉంటున్నట్లు మార్చుకుని ఆయా పోస్టుకు దరఖాస్తు చేసుకుందని, ఆమె సమర్పించిన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించిన అధికారులు ఆమెను ఆయాగా నియమిస్తూ నియామక పత్రం అందించారాని వివరించారు. ఆయా ఉద్యోగం వచ్చిన నాటి నుండి వరలక్ష్మి వెంగన్నపాలెం లోనే విధులు నిర్వహిస్తుందని,అంగన్వాడీ సిబ్బంది సొంత గ్రామాలకు బదిలీలపై వెళ్లవచ్చని నోటిఫికేషన్ వెలువడటంతో జూలూరుపాడులోని అంగన్వాడీ 2 సెంటర్ లో ఆయా పోస్ట్ ఖాళీగా ఉండడంతో వరలక్ష్మి బదిలీపై ఇక్కడికి వచ్చేందుకు దరఖాస్తు చేసుకుందని,అధికారులు ఆమెను జూలూరుపాడు సెంటర్ కు బదిలీ చేసారని పేర్కొన్నారు. వేరే గ్రామానికి చెందిన మహిళను ఇక్కడకు ఎలా బదిలీ చేసారని సూపర్వైజర్ ను అడిగితె తమకు తెలియదని తెలిపారన్నారు. సంబందిత సీడీపీఓ స్పందించాలని కోయకాలనీ అంగన్వాడీ కేంద్రానికి తాళం వేసి నిరసన తెలిపామన్నారు. అంగన్వాడి కేంద్రానికి తాళం వేయడంతో సెక్టార్ మీటింగ్ చెట్ల కిందనే కూర్చుని సమావేశం నిర్వహించారు. అంగన్వాడి కేంద్రం వద్ద ఆందోళన జరుగుతున్న సమాచారం తెలుసుకున్న సిడిపిఓ సలోమి అక్కడకు వచ్చారు. ఆందోళన నిర్వహిస్తున్న గిరిజన మహిళలతో మాట్లాడారు. ఆందోళన చేస్తున్న మహిళల వద్దకు వచ్చి విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. కోయకాలనీకి చెందిన కురం వరలక్ష్మి వెంగన్నపాలెం గ్రా ఉంటున్నట్లు సర్టిఫికెట్లు సృష్టించుకుని అక్కడ ఆయాగా విధుల్లో చేరిందని,తిరిగి మళ్లీ స్థానికంగా ఉన్న సర్టిఫికెట్లను చూపెడుతూ బదిలీపై జూలూరుపాడు అంగన్వాడీకి ఆయాగా వచ్చి విధులు నిర్వహిస్తుందని,దాంతో స్థానికంగా ఉన్న వారికి అవకాశం లేకుండా పోతుందని సీడీపీఓ కు వివరించారు. వరలక్ష్మి బదిలీని నిలిపివేసి స్థానికంగా ఉన్న ఖాళీలు స్థానిక మహిళలతో భర్తీ చేయాలని సీడీపీఓను కోరారు. సిడిపిఓ తో స్థానిక మహిళలు మాట్లాడుతున్న సమయంలోనే అంగన్వాడి ఆయా భర్త తమకు అంగన్వాడీ కేంద్రంలో ఆయా ఉద్యోగం ఖాళీగా ఉందన్న సమాచారం జూలూరుపాడు మండలానికి చెందిన ఓ ఉపాధ్యాయుడి ద్వారా తెలిసిందని,అతనే తన భార్య వరలక్ష్మికి చెందిన ఆధార్, ఓటర్ ఐడి ఇతర పత్రాలలోని చిరునామాను మార్పులు చేసి ఉద్యోగం వచ్చేలా చూశాడని తెలిపాడు. అందుకు గతంలో సిడిపిఓ గా విధులు నిర్వహించిన అధికారికి, ఉపాధ్యాయుడికి లక్ష రూపాయలు ముట్ట చెప్పినట్టు పేర్కొన్నాడు. ఈ విషయమై సీడీపీఓ స్పందిస్తూ అంగన్వాడి ఆయా ఉద్యోగ నియామకం, బదిలీ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి న్యాయం జరిగేలా చూస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. దీంతో స్థానిక గిరిజన మహిళలు ఆందోళన విరమించారు. జూలూరుపాడు అంగన్వాడి సెంటర్ 4లో అంగన్వాడీ టీచర్ ఆయా ఉద్యోగాల భర్తీ ప్రకటన విడుదల చేయాలని సిడిపిఓ సలోమికి మహిళలు విన్నవించారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

**పొదిలి .సత్యనారాయణ కుటుంబాన్ని న్యాయం చేయాలి : పిఆర్‌టియూ టిఎస్**



**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)–** పిఆర్‌టియూ టిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ పిలుపు మేరకు పెండింగ్ లో వున్న జిపిఎఫ్, టిఎస్ జిఎల్ఐ,సరెండర్ లీవ్ బిల్లులు,రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను వెంటనే చెల్లించాలని ,అదేవిదంగా పెండింగ్ లో ఉన్న 5డిఏలు, పిఆర్‌సి ప్రకటించాలని ,పొదిలి .సత్యనారాయణ కుటుంబానికి న్యాయం చేయాలనీ కోరుతూ జిల్లాలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరైయ్యారని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి డి వెంకటేశ్వరరావు బి రవిలు తెలిపారు. ఈ క్రమంలో 23 మండలాల తహసీల్దార్‌లకు మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు పొదుపు చేసుకున్న సొమ్ము (జిపి ఎఫ్ ,టిఎస్ జిఎల్ఐ) పట్ల ప్రభుత్వాలు బాధ్యత కలిగి ,ఖాతాలను నిర్వహించి వారు కోరినప్పుడు వెంటనే అందించాల్సిన వున్నది ,కానీ పొదుపు సొమ్ము ప్రభుత్వం వాడుకోవడం వలనే సకాలంలో బిల్లులు చెల్లించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఉపాధ్యాయుడు పొదిలి సత్యనారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో 23 మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర,జిల్లా భాద్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పంజాబ్ రైతులపై దాడులు అమానుషం – గుమ్మడి






**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)–** పంజాబ్‌లో రైతుల ఉద్యమా%శీ% పై పోలీసుల అణచివేతకు నిరసనగా వ్యతిరేకంగా మార్చి 28, 2025న భారతదేశం అంతటా జిల్లాల్లో నిరసనలు తెలియజేయాలని ఎస్ కేఎం రైతులకు పిలుపునిచ్చిం దని అన్నారు. దీనిలో భాగంగా శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బస్టాండ్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్కేఎం రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య. అన్నవరపు సత్యనారాయణ. కే రంగారెడ్డి లు మాట్లాడుతూ ఆప్ నేతృత్వంలోని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు, కార్పొరేట్ అనుకూల కేంద్ర ప్రభుత్వం ముందు లొంగిపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.ఎస్ కేఎం సమస్యల పరిష్కారానికి ఆందోళనకు పిలుపునిస్తుంది, అణచివేతకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉండాలని, నిరసన తెలిపే హక్కును కాపాడాలని కోరుతుందన్నారు. భగవంత్ సింగ్ మాన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, పంజాబ్ పోలీసులు జగ్జిత్ సింగ్ దల్లెవాల్ , శ్రవాన్ సింగ్ పాంధర్‌లతో సహా 350 మంది రైతు నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి జైలులో పెట్టారు. ఖనౌరి మరియు శంబు సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న రైతుల గుడారాలు మరియు వేదికలను పోలీసులు కూల్చివేసి, ట్రాక్టర్ ట్రైలర్లు, ట్రాలీలు మరియు ఇతర ఉపకరణాలను బలవంతంగా తొలగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. 2025 మార్చి 3, 4 తేదీలలో పంజాబ్ అంతటా ఇలాంటి అణచివేత విధించబడింది, మార్చి 5 నుండి చండీగఢ్‌లో ఎస్ కేఎం ప్రకటించిన ప్రదర్శన,వారం రోజుల ధర్నాను అడ్డుకోవడానికి బల్బీర్ సింగ్ రాజేవాల్, రుల్దు సింగ్ మాన్సా వంటి అష్టదిగ్గజాలు సహా 800 మందికి పైగా ఎస్ కేఎం రైతులను కార్యకర్తలను అరెస్టు చేసి జైలులో పెట్టారు. ఇటువంటి వరుస పోలీసు అణచివేత యొక్క దృఢమైన సందేశం ఏమిటంటే, ఆప్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రైతుల జీవితాలను, జీవనోపాధిని నాశనం చేసిన కార్పొరేట్ విధానాలకు అనుకూలంగా ఉండి నిరసన తెలిపే హక్కును బలవంతంగా ఉల్లంఘిస్తోంది అని మండి పడ్డారు. ఖానౌరి, షాంబు పంజాబ్ సరిహద్దులను ఆందోళన చేస్తున్న రైతులు , కేంద్ర ప్రభుత్వ ఆదేశం మేరకు హర్యానా పోలీసులు మరియు పరిపాలన మూసివేశారు. రైతు సంఘాల్లో ఎం ఎస్ పి సి 2o50%, రుణమాఫీ వంటి నిజమైన, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్ల కోసం అప్పుడు పోరాడుతోంది మరియు నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులకు లాభదాయకమైన ధరను నిర్ధారించడం ద్వారా మరియు భారతదేశంలో ప్రతిరోజూ 31 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నందున వారిని అప్పుల నుండి విముక్తి చేయడం ద్వారా రైతుల పోరాటాన్ని పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది అని అన్నారు.గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం రూ. 16 లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలను మాఫీ చేసింది, కానీ ఒక్క రూపాయి రైతు రుణాన్ని కూడా మాఫీ చెయ్యలేదన్నారు.పంజాబ్ రైతుల నిరసనకు కేంద్రంగా ఉందని, భారతదేశం అంతటా రైతులను దోచుకోవడానికి మరియు దోపిడీ చేయడానికి ఎటువంటి అడ్డంకులు ఉండకుండా పంజాబ్‌లో రైతు ఉద్యమాన్ని అణచివేయడం కార్పొరేట్ శక్తుల వ్యూహం. అయితే, పంజాబ్ మరియు భారతదేశం మరియు ప్రపంచవ్యాప్తంగా ప్రజల చరిత్ర ప్రజల శాంతియుత నిరసనపై అణచివేత ప్రయత్నం మరింత భారీ మరియు దృఢ నిశ్చయంతో కూడిన పోరాటాలను రేకెత్తిస్తుందని, చివరికి నిరంకుశత్వాన్ని కూలదోస్తుందని వెల్లడిస్తుందని, భగవంత్ మాన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే విధి అని ఎస్ కే ఎం దృఢంగా నమ్ముతుందన్నారు. పంజాబ్, నరేంద్ర మోడీ – అమిత్ షా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతుల నిరసనను కూడా అణచివేయడానికి తీవ్రంగా కృషి చేస్తోందని ఈచర్యలను యావత్ కార్మిక వర్గం రైతు వర్గం ప్రజలు ఖండించాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతు సంఘం కార్మిక వర్గం నాయకులు ముద్దా బిక్షం. జాటోతు కృష్ణ. అమర్లపూడి రాము. కల్లూరి కిషోర్.కోబల్. గోకినపల్లి ప్రభాకర్. బుర్ర వెంకన్న. మాచర్ల సత్యం. పెదబోయిన సతీష్. వై గోపాలరావు. సలీం.సురేష్. పంతులు. ఏం రాజశేఖర్. లక్ష్మణ్. నాగేశ్వరరావు. దాసరి సాయి. తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సివిల్ అధికారుల స్వార్థం వల్ల తీవ్రంగా నష్టపోతున్న కాంట్రాక్ట్ కార్మికులు

## అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి

## ఏఐటీయూసీ రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ లో కొంతమంది సివిల్ అధికారుల అవినీతి,స్వార్థం,నిర్లక్ష్యం వల్ల కాంట్రాక్ట్ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని దీనిపై సింగరేణి ఉన్నతాధికారులు విచారించి వెంటనే చర్యలు తీసుకొని,కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయాలని,సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ –ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండు చేశారు. శుక్రవారం నాడు కార్పొరేట్ లో సివిల్ డిపార్ట్మెంట్, వాటర్ సప్లై,హాస్పటల్ ఏరియా సివిక్ తదితర పని ప్రదేశాలలో కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గత కొంతకాలంగా కార్పొరేట్ లో కొంతమంది సింగరేణి సివిల్ అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, రిటైర్మెంట్ కి దగ్గర్లో ఉన్నాము కాబట్టి అందిన కాడికి దోచుకోవాలన్న పద్ధతిలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.సివిల్ అధికారుల నిర్లక్ష్యంపై, అవినీతి అక్రమాలపై గతంలో లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసినప్పటికీ పట్టించుకోని కారణంగా మరీ విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వైద్య పరీక్షలు మరియు సీఎంపిఎఫ్ నెంబర్లు ఇవ్వడం లేదని, సింగరేణి తో సంబంధం లేని బయట వ్యక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి సీఎంపిఎఫ్ చేస్తున్నారని విమర్శించారు.విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించకుండా కొంత మంది బయటి బినామీ వ్యక్తులకు ఖాతాలలో వేతనాలు చెల్లిస్తున్నారని అన్నారు. కొంతమంది కాంట్రాక్టర్లు సీఎంపిఎఫ్ లేని కాంట్రాక్ట్ కార్మికులకు వారి పూర్తి వేతనాలను బ్యాంకు ఖాతాలలో వేయవలసి ఉండగా హ్యాండ్ పేమెంట్ పేరుతో అరకొర వేతనాలు చెల్లిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు.ఇటీవల మహిళా కాంట్రాక్ట్ కార్మికులకు యాజమాన్యం చెల్లించిన మెటర్నటి బెనిఫిట్ లో కొంతమంది దళారులు,సివిల్ అధికారులు కలిసి 30% కమిషన్ తీసుకున్నారని, కాంట్రాక్ట్ కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు మరియు సీఎంపిఎఫ్ చేయవలసి ఉండగా ఒక్కొక్కరికి 5000/- నుండి రూ 10 వేలు /- వరకు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు చెల్లించని వారి సీఎంపిఎఫ్ నెంబర్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో గతంలో ఎన్నడూ లేనివిధంగా వ్యవహరిస్తున్న కొంతమంది అవినీతి సివిల్ అధికారులపై సింగరేణి ఉన్నతాధికారులు తక్షణమే విచారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవినీతిలో కోరుకుపోయిన అధికారులు సకాలంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు చెల్లింపులు, సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు అప్ డేట్ చేసి ఇవ్వడంలోను, పేస్లిప్పులను ఇప్పించడంలో తీవ్ర వైఫల్యం చెందుతున్నారని, సక్రమంగా రక్షణ చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు.ఈ సమస్యలను పరిష్కరించని యెడల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కే నర్సింహారావు, వినోద, గణేష్,లచ్చు,భాస్కర్, సంజీవరావు, రమణ, బాలాజీ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# జామ మస్జీద్‌కు ఫ్రీజ్ బాక్స్ వితరణ




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యూ సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ భార్య ఫాతిమా తండ్రి షేక్ అక్బర్ మియా స్మరణార్థం ,రజాక్ షేక్ అక్బర్ మియా గుర్తుగా ఐస్ ఫ్రీజర్ బాక్స్ ను శుక్రవారం వరంగల్ జిల్లా,కనపురం మండలం బుధరావుపేట జామా మసీదుకు వితరణగా అందించారు. ఈ సందర్భంగా మసీదు కమిటీ సభ్యులు రజాక్ కు, ఆయన సతీమణి ఫాతిమా కు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఫ్రీజర్ బాక్స్ అందించి మరోసారి ఫాతిమా రజాక్ దంపతులు వారి సేవ గుణాన్ని రుజువు చేసుకున్నారన్నారు. మస్జిద్ లో ఈ కార్యక్రమం జరగగా , ఎక్కువ సంఖ్యలో అక్కడి మస్జిద్ సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు సకాలంలో చెల్లించాలి

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు భూక్య రమేష్.

## అధికారులకు వినతి పత్రాన్ని అందజేసిన సీఐటీయూ నాయకులు.




**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు ప్రతినెల 7వ తేదీ లోపు ఇవ్వాల్సిన జీతాలు ఇవ్వకుండా ప్రతినెల 20వ తారీకు పైనే ఆలస్యంగా చేస్తూ జీతాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని కార్మికుల ఇవ్వాల్సినటువంటి బూట్లు హెల్మెట్, డ్రెస్సులు కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని సివిల్ డిప్యూటీ సీఎం రాజశేఖర్ కి సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలోవినతి ప్రతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు భూక్య రమేష్ మాట్లాడుతూ ప్రతినెల ఏడో తారీఖు నివాసం జీతాలు ఇవ్వకుండా కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు కార్మికులకు కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వవలసిన బూట్లు, డ్రెస్సులు, హెల్మెట్లు ఇతర పనిముట్లు సకాలంలో ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తూ కాంటాక్ట్ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని వారన్నారు గతంలో సింగరేణి అధికారులకు ఉన్నతాధికారులకి సిఐటి ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఇచ్చి ఉన్నామని అయినప్పటికీ ఎటువంటి పట్టింపు లేకుండా ఉండడం వల్ల ఇలా నిర్లక్ష్యపు పద్ధతులు పునరావృతం అవుతూనే ఉన్నాయని వారన్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రతి నెల 7వ తారీకు లోపు జీతాలు వచ్చేలా వారికి సంబంధించినటువంటి పనిముట్లు అన్ని అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు సక్రమ్, స్వామి, శంకర్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ & ప్లానింగ్)



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు శుక్రవారం నాడు ఇల్లందు ఏరియా లోని జెకె–5ఓసీ మరియు నూతన జే కే కోల్ మైన్ ప్రాజెక్ట్ కు సంబంధించిన స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు తొలుత జే కె ఓసీ పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుతున్న రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.యం వి.కృష్ణయ్య ను అడిగి తెలుసుకున్నారు. తరువాత వారు మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించాలని, బొగ్గు ఉత్పత్తి మరియు రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, అలాగే ఉపరితల గనుల్లో ఎండా తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు మరియు రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని అన్నారు. తరువాత నూతన జే కే కోల్ మైన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన స్థలాలను పరిశీలించి రివ్యూ చేపట్టారు. నూతన ఓ. సి కి సంబంధించిన పనులను త్వరగా పూర్తిచేసి బొగ్గు రవాణా జరిగేటట్లు చూడాలని ఏరియా జీఎం కు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో జే.కే కోల్ మైన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ.కృష్ణ మోహన్ రావు, మేనేజర్ పూర్ణచందర్, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నరేంద్ర కుమార్




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా చంద్ర నరేంద్ర కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 25,26,27 తేదీలలో నిజామాబాద్ పట్టణంలో జరిగిన రాష్ట్ర రైతు సంఘం 3వ రాష్ట్ర మహాసభలో ఈ మేరకు ఆయనను ఎన్నుకున్నారు. 109 మందితో రాష్ట్ర నూతన కమిటీని,21 మంది నూతన ఆఫీస్ బేరర్లుగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా చంద్ర మాట్లాడుతూ దేశంలో నానాటికి రైతాంగం దయనియమైన పరిస్థితిలోకి నెట్టి వేయబడు తున్నారని, పాలక ప్రభుత్వాల విలువలు లేని రాజకీయ విధానాలతో రైతులు ఆత్మహత్యల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని,అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతాంగానికి దేశవ్యాప్తంగా ఉన్న ఏడు లక్షల కోట్ల రుణం మాఫీ చేయడానికి కుంటి సాకులు చెబుతున్న కేంద్ర ప్రభుత్వం మోడీ అధికారంలోకి వచ్చి రూ 16.5 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు ఋణాలను ఎగవేతకు దోహదపడ్డారన్నారు. 758 మంది రైతులు ప్రాణత్యాగం చేసి వేలాది మంది రైతులు ఢిల్లీని ముట్టడించి నల్ల చట్టాల రద్దు చేయిస్తే,మరల జాతీయ మార్కెట్ విధానం పేరుతో దొడ్డిదారిన ప్రవేశపెట్టాలని చూస్తుందన్నరు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని చంద్ర నరేంద్ర కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్న నాయకత్వానికి చంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి అండగా కూనంనేని

## కూనంనేని తీరును ఖండించిన మాజీ ఎంపీటీసీ కూసన



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రభుత్వ ఆగడాలను ఎండగడుతూ మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేటీఆర్ ను సపోర్ట్ చేయకుండా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ నోరు మెదపకపోవడానికి కారణం ఏమిటని బాబు క్యాంపు మాజీ ఎంపీటీసీ కూసాన వీరభద్రం శుక్రవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను రైతు భరోసా , ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి రూ12 వేల ఇందిరమ్మ భరోసా,రాష్ట్రంలో పంటలకు నీళ్లు రాక , పండిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఆడపిల్లలకు కళ్యాణ్ లక్ష్మి , షాదీ ముబారక్ డబ్బుతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పారని అలాంటి వాటి గురించి ఎమ్మెల్యే కూనంనేని అసెంబ్లీలో మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. ప్రతిపక్షంలో ఉండి కూడా అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ వారు మెప్పు పొందటానికి సాంబశివరావు ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రజల సమస్యలపై పోరాడుతామని చెప్పే కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యే ఎందుకు మాట్లాడలేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసి వారి సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు.

# వికేఓసిని పూర్తిగా సింగరేణి కార్మికులతోనే నడపాలి





## టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఏరియాలో నూతనంగా ప్రారంభం కానున్న వి.కే.ఓ.సీ ని ప్రైవేటు వ్యక్తులకు కాకుండా గతంలో జికెఓసి ని నడిపించిన విధంగా ఓబి, కోల్ పూర్తిగా మన సింగరేణి ఉద్యోగులతో తీసి నడిపించాలని టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ కోరారు. శుక్రవారం జికెఓసి మేనేజర్ మురళికి వినతి పత్రం ఇచ్చి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కి కార్మికుల వినతిని పంపవలసిందిగా కోరారు. అనంతరం కాపుకృష్ణ మాట్లాడుతూ గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం టీబీజీకేఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో కార్మికుల పక్షాన ఉంటూ కార్మికులకు అనేక హక్కులు తీసుకు రావడం జరిగిందన్నారు. సింగరేణిలో గెలిచిన యూనియన్లు గెలిచినా నాటినుండి కార్మికులకు ఏ ఒక్క హక్కు తీసుకురాలేదని కార్మికులకు ఇచ్చిన హామీలు పట్టించు కోవడమే మరిచారని విమర్శించారు. ఇప్పటికైనా అన్ని యూనియన్ కలుపు కొని వికే ఓసి ని సింగరేణి కార్మికులతో నడిపే విధంగా ఎండి ని, ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, సెంట్రల్ కమిటీ మెంబెర్స్ కాగితపు విజయకుమార్, బొరింగ్ శంకర్, బ్రాంచ్ సెక్రెటరీ రాజ్ కుమార్, పివికె 5 ఫిట్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు టీబీజీకేస్ నాయకులు, జికెఓసి ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉపకార వేతనాల గడువు పెంపు

## మైనారిటీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకుబ్ పాషా



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)-** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, ఈబీసీ, దివ్యాంగ విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీని మే 31వ తేదీ వరకు పొడిగించటం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ యాకుబ్ పాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11,88,120 ధరఖాస్తుల లక్ష్యం కాగా ఇప్పటి వరకు 10,34,074 ధరఖాస్తులు చేసుకున్నారని,ఇంకా సుమారు 1,54,046మంది ధరఖాస్తు చేసుకోవాల్సి ఉందని దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం గడువు తేదీని మే 31వరకు పొడిగించటం జరిగిందన్నారు. కావునా ఈ అవకాశాన్ని ఎస్.సి, ఎస్.టి, ఈబిసి, మైనారిటీ ,దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు

## రాజీవ్ యువ వికాసం పథకం సద్వినియోగపరచుకోండి..

## ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉపేందర్ రావు



**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని షెడ్యూల్డు కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉపేందర్ రావు తెలిపారు. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించిందని తెలిపారు. ఈ పథకానికి అభ్యర్థులకు వయస్సు 21-55 సం,,లు ఉండాలని, అదేవిధంగా ఉపాధి హామీ పథకాలకు 21-60 సం,,లు కల అభ్యర్థులు భూసంబంధ, ఉద్యానవన, వ్యవసాయ పరికరాల పథకాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థి సంవత్సర ఆదాయం (గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1,లక్ష50వేలు, పట్టణ, మున్సిపాలిటీ ప్రాంతాల వారికి రూ. 2,లక్షలు మించి ఉండరాదన్నారు. మీ-సేవ నుండి పొందిన కులం ఒక సంవత్సరం లోపు ఆదాయ ధృవపత్రం, ఆధార్ కార్డ్ ఫుడ్ సెక్యూరిటీ కార్డ్ కలిగిన దారిద్ర రేఖకు దిగువన కల అభ్యర్థులు దరఖాస్తు చేసుకొవీలని తెలిపారు. కావున అర్హత ఆసక్తి కల అభ్యర్థులు టీజీవో బి ఎం ఎస్ ఆన్లైన్ పోర్టల్ హెచ్ టిటిపిఎస్ ://టిజిఒబి ఎంఎం ఎస్.సి జిజి.జి ఓవి.ఐఎన్ ద్వారా దరఖాస్తు నమోదు చేసుకొని దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, హార్డ్ కాపీని అవసరమైన పత్రాలను జత పరిచి మండల ప్రజాపాలన సేవా కేంద్రం (గ్రామీణ ప్రాంతాలలో ఎంపీడీవో కార్యాలయం), మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్ కార్యాలయం లో సమర్పించాలన్నారు. ఈ నమోదు ప్రక్రియ ఏప్రిల్ 5 వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కొరకు జిల్లాలోని ఎస్.సి కార్పోరేషన్ కార్యాలయం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, రూమ్‌నం. ఎస్1, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా ఆఫీసుల కార్యాలయము ఐడిఓసి, నవభారత్, పాల్వంచ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇతర వివరములకు 9849905990 సంప్రదించాలని కోరారు.

# భద్రాచలం మాడవీధుల్లో భూములు కోల్పోయిన వారికీ చెక్కుల అందజేత



**భద్రాచలం ఐటిడిఏ , సూర్య (మేజర్ న్యూస్ ) -** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మాడవీధుల విస్తరణ కింద భూములు పోయిన కుటుంబాలకు శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో చెక్కులను ఆర్డీవో దామోదర్ రావు అందజేయడం జరిగింది. 40 కుటుంబాలకు రూ 34 కోట్ల 45 లక్షల 86 వేల 439 లు ఆ కుటుంబాలకు అందజేశారు. 17 కుటుంబాల వారు వారికి రావలసిన చెక్కులు అందుకున్నారు. మిగతా వారికి శనివారం అందించడం జరుగుతుందని ఆర్డిఓ తెలిపారు.

# ఒకే దేశం.... ఒకే ఎన్నిక

## బీజేపీ జిల్లా వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఇంచార్జ్ శ్రీధర్ యాదవ్





**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)-** ఒకే దేశం...ఒకే ఎన్నిక అని బీజేపీ జిల్లా వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఇంచార్జ్ శ్రీధర్ యాదవ్ అన్నారు. శుక్రవారం లక్ష్మి దేవిపల్లిలో బీజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ అధ్యకతన ఒకే దేశం.. ఒకే ఎన్నిక బీజేపీ దృక్కోణంపై లక్ష్మీదేవి పల్లి శ్రీనగర్‌లో కార్యశాల (వర్క్ షాప్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఇంచార్జ్ శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక రాష్ట్ర, ఏదో ఒక ఎన్నిక జరుగుతూనే ఉండటం వల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. ఆర్థికంగా కూడా చాల భారం కలుగుతుందని, రాజకీయంగా కూడా అనిశ్చితి ఏర్పడు తుందన్నారు. అందుకే నరేంద్ర మోది దూర దృష్టితో జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవిద్ ఛైర్మెన్‌గా, హెూమ్ మంత్రి అమిత్ షా, గులాం నబీ ఆజాద్, కశ్యప్ ఇలా అన్ని వర్గాల వ్యక్తులతో కమిటీ వేయటం జరిగిందని అన్నారు. ఆ కమిటీ నివేదిక ప్రకారం దేశంలో ఒకే సారి రాష్ట్ర, కేంద్ర ఎన్నికలు నిర్వహించి మూడు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి తర్వాత నాలుగున్నర సంవత్సరాల పాటు ఎన్నికలు లేకుండా కేవలం పాలన పై దృష్టి కేంద్రీకరించవచ్చు అని పేర్కొన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక విషయంలో కాంగ్రెస్ పార్టీతో పాటు వామపక్ష పార్టీలు, కొన్ని ప్రాంతీయ పార్టీలు కావాలనే రాద్ధాంతం చేసి ప్రజల్లో అభద్రతా భావాన్ని పెంపొందించాలని చూస్తున్నాయన్నారు. కావున ఈ అంశంపై బీజేపీ దృక్కోణాన్ని జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో కార్యశాలలు నిర్వహించి కార్యకర్తలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు. బాడిషా శివాజీ. కవిత. అరుణ. వినోద్ కుమార్. రాజేష్. కళ. శివకృష్ణ. సాయికుమార్. మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.